## ప్రజాపాలన దరఖాస్తులు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

● నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**నారాయణపేట ప్రతినిధి, జనవరి1 ప్రభాతవార్త:** అభయహస్తం, ప్రజాపాలన దరఖాస్తులు ఎవరైనా అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష హెచ్చరించారు. ప్రజాపాలన దరఖాస్తు పత్రాలను కొందరు జిరాక్స్ సెంటర్ల నిర్వాహకులు అమ్ముతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఒకవేళ జిరాక్స్ సెంటర్లలో అమ్మినట్లు తెలిస్తే వారిపై చర్యలు తప్పవన్నారు. జిల్లా ప్రజలకు సరిపడా దరఖాస్తులు ఉన్నాయని, ప్రజలు తమ తమ గ్రామాలలో ఎంపిడిఓలు, పంచాయతీ కార్యదర్శుల వద్ద మున్సిపాలిటీల పరిధిలోని వార్డులలో సంబంధిత అధికారులతో ప్రజాపాలన దరఖాస్తు పత్రాలను ఉచితంగా తీసుకోవాలని, డబ్బులు పెట్టి బయట కొనవద్దని కలెక్టర్ సూచించారు.

## గొప్ప కలలు కని వాటిని సాకారం చేసుకునే విధంగా కృషి చేయాలి

● వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్
● ఘనంగా గిరిజన సంక్షేమ పాఠశాల, చిల్డ్రన్ హోమ్స్‌లో నూతన సంవత్సర వేడుకలు




విద్యార్థులకు కేక్ తినిపిస్తున్న కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి, జనవరి 01, ప్రభాతవార్త:** విద్యార్థులు గొప్ప కలలు కని వాటిని సాకారం చేసుకునే విధంగా కృషి చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా సోమవారం కలెక్టర్ జిల్లా కేంద్రంలోని చిల్డ్రన్ హోమ్స్, గిరిజన సంక్షేమ పాఠశాలలో వేర్వేరుగా నూతన సంవత్సర వేడు కలను విద్యార్థులతో కలిసి జరుపుకున్నారు. విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి విద్యార్థులకు తినిపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జీవితంలో గొప్ప కలలు కనాలని, వాటినిసాకారం చేసుకుని తమకంటూ ప్రత్యేక గుర్తింపు పొందాలని ప్రోత్సహించాల న్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులు కలలను సాకారం చేయాలని అందుకు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని సూచించారు. విద్యార్థులందరికి నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి రామ మహేశ్వర్‌రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా అయ్యప్ప మహాపడిపూజ



అయ్యప్ప మహాపడిపూజ నిర్వహిస్తున్న, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని సన్మానిస్తున్న దృశ్యం

**నారాయణపేట ప్రతినిధి, జనవరి 1 ప్రభాతవార్త:** మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో అయ్యప్పస్వామి దేవాలయం దగ్గర అయ్యప్ప స్వామి 41వ మహాపూజ కన్నుల పండువ గా తెల్లవారుజామున 5 గం.ల నుండి ప్రత్యేక కార్యక్రమాలు అయ్యప్పస్వామి దేవాల యంలో అయ్యప్ప స్వాములు అనంతరం ఆజాద్‌నగర్ చౌరస్తా నుండి స్వామివారిని కలిసి ఉన్న ఊరేగింపుగా నిర్వహించి అయ్యప్ప స్వామి దేవాలయం వరకు ప్రత్యేక భజన కార్యక్రమాలతో దేవాలయం చేరుకుని అక్కడ స్వామివారికి ప్రత్యేక అలంకారం నిర్వహించి అనంతరం మహాపడ పూజ, మెట్ల పూజను ఘనంగా నిర్వహించారు. దంపతులు హాజరై స్వామివారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. వారిని ఆలయ కమిటి సభ్యులు అయ్యప్ప స్వాములు ఘనంగా శాలువా పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో స్థానిక రాజకీయ నాయకులు, వివిధ గ్రామాల అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 2024 ప్రజలకు ఆనందాల సంవత్సరం కావాలి

● కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి
● కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**కల్వకుర్తి, జనవరి 01 ప్రభాతవార్త:** కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2024 ప్రజలకు ఆనందాల సంవత్సరం కావాలని, ప్రతి ఇంటా నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలు వెల్లువెరియాలని, సంపద, సమృద్ధి కలుగాలని ఎమ్మెల్యే అకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సంవత్సర కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి నూతన సంవత్సరంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టే విధంగా కృషి చేస్తానని, నూతన సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలు ఆశీస్సులు, దీవెనలు అందిస్తారని ఎమ్మెల్యే కోరారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని ఆమనగల్లు కేఎస్ఆర్ యువసేన మెకానిక్ బాబా ఆధ్వర్యంలో పలువురు ఎమ్మెల్యే ను కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

## కిక్కిరిసిన కేసీఆర్ అర్బన్ ఎకో పార్క్

● వేలాదిగా తరలివచ్చిన జనాలు..
● కేకులు కట్ చేసి సరదాగా గడిపిన ప్రజలు
● రోడ్డు వెంట బారులుదీరిన వాహనాలు..

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి1, ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని కేసీఆర్ అర్బన్ ఎకో పార్క్ కిక్కిరిసిపోయింది. సోమవారం జనాలతో, పర్యాటకులతో కిటకిటలాడింది. సుమారు 10వేల మందికి వరకు చేరుకోవడంతో ఒక్కసారిగా సందడి వాతావరణం నెలకొన్నది, నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా వేలాదిగా తరలిరావడంతో ట్రాఫిక్ ఇబ్బందులు తప్పలేదు. పెద్దలు 6వేలకు పైగా, పిల్లలు 2వేలకు పైగా వచ్చినట్లు పార్క్ నిర్వాహకులు తెలిపారు. వాహనదారులు తమ వాహనాలను ప్రధాన రహదారి పొడవునా నిలుపడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. జాతీయ రహదారి కావడంతో నిత్యం వేలాది వాహనాలు వస్తూ పోతూ ఉంటాయి. ఈక్రమంలో న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా వాహనాల రద్దీ పెరగడంతో పర్యాటకులు సైతం ఇబ్బందులు పడాల్సి వచ్చింది. పార్క్‌కు సంబంధించిన పార్కింగ్ స్థలం నిండిపోవడంతో తమ వాహనాలను రోడ్డు వెంట నిలిపారు. దీంతో వాహనాలు తీసేప్పుడుచాలా ఇబ్బందులు పడాల్సివచ్చింది. పార్క్ బయ వివిధ రకాల చిరువ్యాపారులు సైతం దుకాణాలను ఏర్పాటు చేసుకోవడం మరింత ఇబ్బందిగా మారింది.



పర్యాటకులతో సందడిగా పార్క్

# డబ్బాల పంచాయితీ..

▸▸ వనపర్తి మున్సిపాలిటిలో ముసలం ▸▸ బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్
▸▸ డబ్బాల ఏర్పాటుకు డబ్బులు వసూలు చేశారంటూ కాంగ్రెస్ ఫైర్
▸▸ నువ్వా..నేనా అంటూ కౌన్సిలర్లు, నాయకులు మధ్య వార్



రాజీవ్ చౌరస్తాలో మాట్లాడుతున్న మున్సిపల్‌చైర్మన్ గట్టు యాదవ్, బిఆర్ఎస్ కౌన్సిలర్లు, నాయకులు

**వనపర్తి ప్రతినిధి, జనవరి1, ప్రభాతవార్త:** వనపర్తి మున్సిపాలిటి పరిధిలో రాజకీయాలు రోజు రోజుకు ముదురుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాత బీఆర్ఎస్ కాంగ్రెస్ నేతలు ఒకరిపై ఒకరు విమర్శలు ప్రతివిమర్శలు చేసుకున్నారు. మున్సిపల్ చైర్మన్ పదవిలోనే ఉంచి అవినీతిని బయటపెడుతామని ఇటీవల కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశాన్ని నిర్వహించగా అవినీతి చేసినట్లయితే నిరూపించాలంటూ మున్సిపల్ చైర్మన్ కాంగ్రెస్ నేతలకు సవాళ్లు విసురుకున్నారు. సవాళ్ల ప్రతి సవాళ్ల విడిచి గట్టిగా 10 రోజులు కాకముందే కొత్త పంచాయతీ తెర మీదకు వచ్చింది. రోడ్ల విస్తరణలో భాగంగా రోడ్ల పై ఉన్న చిరు వ్యాపారులు డబ్బాలను తొలగించి విస్తరణ అనంతరం కొన్ని చోట్ల మున్సిపాలిటి కార్యాలయం ఆధ్వర్యంలో డబ్బాలను ఏర్పాటు చేసి కొద్దిపాటి నగదును డిపాజిట్ రూపంలో చెల్లించుకుని అందుకు తగ్గ రశీదులు ఇవ్వడంతో పాటు నెలకు డబ్బాకు రూ.1500 చొప్పున మున్సిపాలిటికి అద్దె రూపంలో వసూలు చేయడం జరుగుతుంది. ఇంత వరకు బాగానే ఉన్న రాజీవ్ చౌరస్తాలో గల చిరు వ్యాపారులు సైతం తమకు సైతం పట్టణంలో ఏర్పాటు చేసినట్లు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని డబ్బాలను తొలగించుకున్నారు. నెలలు గడుస్తున్నా ఎలాంటి శాశ్వత డబ్బాలు ఏర్పాటు కాకపోవడంతో మున్సిపాలిటి పరిధిలో డబ్బాల పంచాయతీ మొదలైంది.

**నువ్వా...నేనా..:** మున్సిపల్ చైర్మన్ చిరువ్యాపారుల దగ్గర డబ్బులు తీసుకుని కాలాయాపన చేస్తున్నారని సోమవారం పట్టణంలోని రాజీవ్‌చౌరస్తాలో చిరు వ్యాపారులతో కలిసి కాంగ్రెస్ నాయకులు మాట్లాడి విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ నాయకులు చిరువ్యాపారుల దగ్గర మాట్లాడుతున్న సంగతి తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ బిఆర్ఎస్ కౌన్సిలర్లు, నాయకులతో కలిసి అక్కడికి చేరుకున్నారు. దీంతో రాజీవ్‌చౌరస్తాలోని డబ్బాల స్థలం వద్ద పంచాయతీ మొదలైంది. నీవా నేనా అన్నట్లుగా ఒకరినొకరు మాట్లాడుకున్నారు.

**డబ్బులు మున్సిపాలిటిలో ఎందుకు చెల్లించలేదు : కాంగ్రెస్ నాయకులు...** రాజీవ్ చౌరస్తాలో 9 నెలల క్రితం రోడ్ల విస్తరణలో భాగంగా చాలా సంవత్సరాల నుండి అక్కడే ఉంటున్న చిరువ్యాపారుల డబ్బాలను తొలగించడం జరిగింది. కొన్ని రోజుల తరువాత చిరు వ్యాపారులు అందరు కలిసి మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్‌ను కలువగా చిరు వ్యాపారుల నుండి ఒక్కొక్కరిదగ్గరి నుండి రూ 50వేల చొప్పున రూ 6లక్షలు వసూలు చేసి వారికి మున్సిపాలిటి తరుపున ఎలాంటి రసీదు ఇవ్వలేదని దాదాపుగా 8 నెలలుగా కాలాయాపన చేస్తున్నారని భాధితులు తమ దృష్టికి తీసుకువచ్చారంటూ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, కౌన్సిలర్లు ఆరోపించారు. చిరు వ్యాపారుల కోసం మున్సిపాలిటి ఆధ్వర్యం లో డబ్బాలను ఏర్పాటు చేయదలుచుకుంటే చిరు వ్యాపా రుల నుండి తీసుకున్న డబ్బులను మున్సిపాలిటి ఖాతా లో జమ చేయాలని, అందుకు తగ్గ రశీదు ఇవ్వాలని, మున్సిపల్ అధికారులకు తెలపకుండా ఒక కాంట్రాక్టర్ ద్వారాపనిని మొదలు పెట్టడం ఏంటని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించారు.

**అభివృద్ధి చేయలేక అసత్య ప్రచారాలు : మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ ...** ప్రజల చిరకాల వాంఛ అయిన రోడ్ల విస్తరణ పూర్తయి పట్టణం సుందరంగా కనిపిస్తుంటే సహించలేక మాయమాటలతో గెలిచి గతంలో జరిగిన అభివృద్ధిని మించి అభివృద్ధి చేయలేక ప్రజలను కాంగ్రెస్ పార్టి తప్పుదోవ పట్టించడాన్ని మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ తీవ్రంగా ఖండించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో స్థానిక నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. రోడ్ల విస్తరణలో భాగంగా పుట్‌పాత్ వ్యాపారస్థులకు శాశ్వత నిర్మాణాలు కట్టించడం జరిగిందని, అందులో భాగంగా రాజీవ్‌చౌరస్తాలో కూడా శాశ్వత నిర్మాణాలు చేస్తామని చెప్పగా వ్యాపారస్థులు మమ్మల్ని నమ్మి స్వచ్ఛందంగా షాపులు తొలగించుకున్నారని ఎన్నికలు రావడం చేత ఆలస్యం జరిగిందన్నారు. వ్యాపారస్థుల కోరిక మేరకు వాళ్ల యదాస్థానంలో నిర్మించుకోవడానికి ఒక మేస్త్రీని నియమించుకుని నా ముందు వారికి కొంత అడ్వాన్స్‌గా ఇవ్వడం జరిగిందని దీని సాకుగా తీసుకుని కాంగ్రెస్ వాళ్ల చైర్మన్ లంచం తీసుకున్నాడని ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. 40 ఏండ్లుగా ఉన్న వ్యాపారస్థులను కాదని కాంగ్రెస్ వారు తమ అనుచరులకు షాపులు కేటాయించడానికి లేనిపోని ఆరోపణలు చేస్తూ తమ పబ్బంగడుపుకోవాలని, కాంగ్రెస్ వాళ్లుజరుగుతున్నఅభివృద్ధికి సహకరించి కొత్తగా అభివృద్ధి పనులుచేసి ప్రజల మెప్పు పొందాలని హితువు పలికారు.

మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట



మాట్లాడుతున్న కాంగ్రెస్ కౌన్సిలర్లు, నాయకులు

# ప్రజల చెంతకే పాలన..

**- డీసీసీ కార్యాలయంలో న్యూ ఇయర్ వేడుకల్లో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి1, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు నూతన సంవత్సరం వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. నాయకులు, కార్యకర్తలకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలు అందినప్పుడే వారు అభివృద్ధి చెందినప్పుడే తమ కష్టానికి తగ్గ ఫలితం దక్కుతుందని అన్నారు. అభయహస్తం పేరున ఆరు గ్యారంటీ పథకాలు ప్రజలకు అందించే కార్యక్రమం ప్రారంభమైందని, ప్రతి లబ్ధిదారుడికి న్యాయం చేయడమే తమ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్, ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, జిల్లా మీడియాసెల్ కన్వీనర్ బెనహర్, నాయకులు సిరాజ్ ఖాద్రి, లింగంనాయక్, అజ్మత్ అలీ, అవేజ్ , మల్లేశ్ పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

## మహబూబ్‌నగర్ కీర్తిని ప్రపంచానికి పరిచయం చేయాలి : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



క్రీడాకారులతో ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 1 ప్రభాతవార్త:** గొప్ప విజయం సాధించి మహబూబ్‌నగర్ కీర్తిని ప్రపంచానికి పరిచయం చేయాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం మహబూబ్ నగర్ గ్రామర్ స్కూల్‌లో 67వ ఎస్‌జిఎఫ్ రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ చాంపియన్‌షిప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని క్రీడలను ప్రారంభించి ప్రసంగించారు. క్రీడల్లో గెలుపు ఓటములు సర్వ సాధారణమని అయినా మంచి లక్ష్యం నిర్దేశించుకుని మంచి ప్రణాళిక, ఉన్నతమైన శిక్షణ ఇచ్చే టీచర్ల పర్యవేక్షణలో మీరందరు ఉన్నత స్థాయికి ఎదిగేందుకు కృషి చేయాలని ఆయన క్రీడాకారుల ను కోరారు. ఈ నూతన సంవత్సరం మంచిలక్ష్యం నిర్దేశించుకుని ముందుకు పోవాలని ఆయన తెలిపారు. క్రీడలకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.రవిందర్, 22వ వార్డు కౌన్సిలర్ రష్మిత ప్రశాంత్, సిరాజ్‌ఖాద్రి, మహబూబ్‌నగర్ గ్రామర్ స్కూల్ ప్రిన్సిపాల్‌శాంత, మహ్మద్ అబ్దుల్ రెహమాన్, టి. సురేష్‌కుమార్, జగన్ మోహన్‌గౌడ్, నిరంజన్, రాజేందర్‌రెడ్డి, 67వ ఎస్‌జిఎఫ్ రాష్ట్రస్థాయిహ్యాండ్‌బాల్ బాయిస్ అండ్ గర్ల్స్ చాంపియన్‌షిప్ క్రీడాకారులు పాల్గొన్నారు.

**అయ్యప్పస్వామి మాలాధారణ అభయం ఇస్తుంది:** అయ్యప్పస్వామి మాలాధారణ అభయం ఇస్తుందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పరిమళగిరి శ్రీ రాఘవేంద్రస్వామి దేవాలయం ఆవరణలో జరిగిన అయ్యప్పస్వామి మహాపూజలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్త సంవత్సరం మహబూబ్‌నగర్ నియోజకవర్గం ప్రజలు ఆనందంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న మాజీ మంత్రి



జోగులాంబ సన్నిధిలో మాజీ మంత్రి డికె అరుణ, బిజెపి నాయకులు

**ఇటిక్యాల, జనవరి1 ప్రభాతవార్త:** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం జోగులాంబ అమ్మవారిని బిజెపి పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మాజీ మంత్రి డికె అరుణ ఆలయాన్ని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డికె అరుణ మాట్లాడుతూ మరో మూడు నెలల్లో జరిగే సాధారణ ఎన్నికల్లో మూడోసారి కేంద్రంలో జరిగే సాధారణ ఎన్నికల్లో మూడోసారి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వస్తుందని దేశం మొత్తం ప్రధానినరేంద్రమోడీ వైపు చూస్తుందని పార్టీలకు సంబంధం లేకుండా ఎంపి ఎన్నికల్లో బిజెపి పార్టీకి ఓట్లు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని తెలంగాణ రాష్ట్రంలో 12 ఎంపి స్థానాల్లో బిజెపి పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు రామచంద్రారెడ్డి బండల పద్మావతి, బండల వెంకట్‌రాములు, నాగమద్దిలేటి, ఈశ్వర్, నాగేశ్వర్‌రెడ్డి, నాగమల్లయ్య, మహిళా మోర్చా అధ్యక్షురాలు మధురవాణి, రఘుగౌడ్, కృష్ణంరాజు, రంగస్వామి, నరేష్, వినీత్, వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## చిన్నారుల మధ్య నూతన సంవత్సర వేడుకలు

**శాంతివనం, సన్నిధి ఆశ్రమాల్లో కుటుంబ సభ్యులతో గడిపిన కలెక్టర్**
**కేక్ కట్‌చేసి దుస్తులు పంపిణీ..**
**ఆశ్రమాల అభివృద్ధికి సహకరిస్తానని వెల్లడి**



పిల్లలతో సరదాగా గడుపుతున్న కలెక్టర్, కుటుంబ సభ్యులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 1 ప్రభాతవార్త:** రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఏనుగొండలో నిర్వహిస్తున్న శాంతివనం, సన్నిధి ఆశ్రమాల అభివృద్ధికి సహకారం అందిస్తానని జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ అన్నారు. ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం ఏనుగొండలోని రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సన్నిధి, శాంతివనం అనాథ ఆశ్రమాలను సందర్శించి చిన్నారులతో కేక్ కట్ చేయించడమే కాకుండా, వారికి పండ్లు, స్వీట్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంతో మంది దాతలు ముందుకు వచ్చి అనాథాశ్రమ అభివృద్ధికి కృషి చేస్తుండడం అభినందనీయమని అన్నారు. రెడ్‌క్రాస్ అనాథాశ్రమంలో తల్లిదండ్రులు లేని చిన్నారులతో పాటు, ఎంతో మంది కంటిచూపు లేనివారు, చెవిటి, మూగవారు విద్యపభ్యసిస్తుండడం అభినందనీయమని తెలిపారు. వారి అవసరాలను గుర్తించి వారికి సేవ చేస్తున్న దాతలు, అనాథ శ్రమ నిర్వాహకులు, టీచర్లు అభినందనీయులని తెలిపారు. మనిషి పుట్టుక మన చేతుల్లో లేదని, పేదరికం ప్రతిభకు అడ్డు రాదని, వారి వికలత్వాన్ని ఒక ఛాలెంజ్‌గా తీసుకుని పట్టుదలతో చదివి అనుకున్న రంగంలో సాధించి ఎదగాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ తాము ఎవరికి తక్కువ కాదన్న రీతిలో పనిచేసేవారు ఏమిటో నిరూపించాలన్నారు. జిల్లా కలెక్టర్ సతీమణి కునందిని, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా ఛైర్మన్ లయన్ నటరాజ్, వైస్ ఛైర్మన్ డా. శామ్యుల్, ట్రెజరర్ జగపతిరావు, జూనియర్ రెడ్‌క్రాస్‌సభ్యులు భీమిరెడ్డి, రమణయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



దుస్తులు పంపిణీ చేస్తున్న కలెక్టర్ జి. రవినాయక్

# ఎంపి సీటు బిసిలకు ఇవ్వాలి

**ఇంకెన్నాళ్లు మభ్యపెడతారు: బిసి సమాజ్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎం. శ్రీనివాస్ సాగర్**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 1 ప్రభాతవార్త:** త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ పార్లమెంట్ సీటు బిసిలకు కేటాయించాలని లేని పక్షంలో ఆయా పార్టీలను బొంద పెడతామని పాలమూరు ఉమ్మడి జిల్లా బిసి సమాజ్ కన్వీనర్ ఎం.శ్రీనివాస్‌సాగర్ తేల్చి చెప్పారు. సోమవారం బిసి సమాజ్ ఉమ్మడి జిల్లా కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు బిసి అభ్యర్థులకు పార్లమెంట్ సీట్ ఇస్తామంటూ మభ్యపెట్టి చివరికి అగ్రవర్ణాలకే కట్టబెట్టడం జరుగుతుందని ఇదే పునరావృతమైతే బిసి సమాజం మొత్తం ఐక్యతతో పనిచేసి అగ్రవర్ణాల ఆధిపత్యాలనుముగింపు పలికే విధంగా ఈ పార్లమెంట్ ఎన్నికల్లోతగిన గుణపాఠం చెబుతామని ఆయన అన్నారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలో 60 శాతం ఉన్న బిసిలు గెలుపులో కీలకపాత్ర కానున్నారని, ఏ రాజకీయ పార్టీ అయినా బిసిలకు పార్లమెంట్ స్థానాన్ని కేటాయిస్తే పార్టీలకు అతీతంగా వాళ్ల అభ్యర్థిని గెలిపించుకునే బాధ్యత బిసి సమాజ్ తీసుకుంటుందని ప్రధాన రాజకీయ పార్టీలన్ని ఈసారి ఆలోచించి బిసిలకు కేటాయించాలని బిసి సమాజ్ డిమాండ్ చేస్తుందన్నారు. అటు కాంగ్రెస్ పార్టీలో గాని టిఆర్ఎస్‌లో గాని పార్లమెంట్ అభ్యర్థిగా ఏ బిసి నాయకుడు కనబడటం లేదని భారతీయ జనతా పార్టీ నుంచి గతంలో ఏపి జితెందర్‌రెడ్డి, డికె అరుణఎంపి అభ్యర్థులుగాపోటీచేసి ఓటమి పాలయ్యారని ఆరోపించారు. జిల్లా వ్యాప్తంగా బిసివాదం బలంగా వినిపిస్తున్న ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కోశాధికారి శాంతికుమార్‌కు అవకాశం కల్పిస్తే గెలిచే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. భారతీయ జనతా పార్టీ గత శాసనసభ ఎన్నికల్లో బిసిలకు అధిక స్థానాలు కేటాయించి తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా బిసినే అని ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ కోణంలో మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానాన్ని బిజెపి బిసిలకు కేటాయించాలని కోరుతూగత కొన్ని సంవత్సరాలుగాబిజెపి రాష్ట్ర కోశాధికారి శాంతికుమార్ మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలో అన్ని పార్టీ కార్యక్రమాలను ముందుండి నడిపిస్తూ అందరిని కలుపుతూ పార్టీని బలోపేతం చేయడంలో తనవంతు పాత్ర పోషించారు. అటువంటి వ్యక్తిని మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటిస్తే బిసి సమాజ్ సంపూర్ణ మద్దతుప్రకటించిపార్లమెంట్ పరిధిలోనిఏడు నియోజకవర్గాల్లో తమ కుల సంఘాలు ప్రజాసంఘాలు విద్యార్థి సంఘాలతో కలిసి అతని గెలుపునకు కృషి చేస్తామన్నారు. అదేవిధంగా కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలు మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి విషయంలో ఆలోచించుకుని బిసిలకుకేటాయిస్తేమనుగడ కొనసాగే అవకాశం ఉంటుందని లేని పక్షంలో ఆయా పార్టీలు జిల్లాలో ఉనికిని కోల్పోయే పరిస్థితి దాపురిస్తుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో బిసి సమాజ్ కో కన్వీనర్‌సత్యం, దేవరకద్రబిసిసమాజ్ కన్వీనర్ బి. శేఖర్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్ సాగర్

## శివసేన యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

**నారాయణపేట ప్రతినిధి, జనవరి 01 ప్రభాతవార్త:** పట్టణంలోని శాతవాహన కాలనీ శివసేన యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక చిన్నపిల్లల ఆసుపత్రిలో అన్నదానం చేశారు. శామల్ అజయ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని అన్నదాన చేసినట్లు సంఘం సభ్యులు తెలిపారు. కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచుకున్నారు. సమాజ సేవకు తమ వంతుగా సంఘం తరపున కృషి చేస్తామని అన్నారు. ప్రతిసంవత్సరం అన్నదానం చేస్తున్నామని, రానున్న రోజుల్లో సేవా కార్యక్రమాలు విస్తృత పరుస్తామని అన్నారు.

## ముఖ్యమంత్రిని కలసిన దేవరకద్ర ఎమ్మెల్యే



సీఎంకి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే మధుసూధన్‌రెడ్డి

**దేవరకద్ర,జనవరి 01 ప్రభాతవార్త:** హైద్రాబాద్‌లో సోమవారం ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డిని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మదు సూధన్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలి పారు.ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.అలాగే మంత్రి స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్,జిల్లా ఇంచారి ఝ మంత్రి దామోదర రాజనరసింహ్మా,ఐటి మరియు పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,రాష్ట్ర రవాణ,బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నవ ప్రభాకర్, పంచాయతీరాజ్ శాఖ మం త్రి సీతక్కలను కూడ ఎమ్మెల్యే మదు సూధన్‌రెడ్డి కలసి నూతన సంవత్స వుభాకాంక్షలు తెలిపారు.

## సీఎం రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి జూపల్లి



**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి1, ప్రభాతవార్త:** కొల్లాపూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే, ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రికి బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధికి పూర్తి సహకారం అందించాలని సీఎంను కోరారు.

## కలెక్టర్‌కు ఎమ్మెల్యే యెన్నం శుభాకాంక్షలు




**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి1, ప్రభాతవార్త:** మహబూబ్ నగర్ కలెక్టర్ జి రవినాయక్‌ను ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి మర్యాద పూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా బొకే, మొక్కను బహూకరించి హ్యాపీ న్యూ ఇయర్ అంటూ తెలిపారు.ఈసందర్భంగా కలెక్టర్‌కు పలువురు జిల్లా అధికారులు, ఉద్యోగులు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.వివిధ సంఘాల నాయకులు సైతం కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## మంత్రి దామోదర రాజనర్సింహ, ఎమ్మెల్యే జీఎంఆర్‌కు శుభాకాంక్షలు



**కొత్తకోట,జనవరి1,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి, మహబూబ్‌నగర్ జిల్లా ఇంచార్జి దామోదర రాజనర్సింహ,దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి కొత్తకోట మండల కాంగ్రెస్ నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.హైదరాబాద్ లోని రాష్ట్ర సచివాలయంలో సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా పలు మంత్రులను కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలి పారు.దేవరకద్ర నియోజకవర్గం శాసనసభ్యులు జి.మధుసూదన్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియపరుస్తూ కొత్త ప్రభుత్వంలో కొత్త సంవత్సరం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు పరిచి ప్రగతివైపు ప్రయాణింపజేసి ప్రజల ఆశలు ఫలించేవిధంగా చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రచాల యుగేందర్ గౌడ్,వేముల శ్రీనివాస్ రెడ్డి,కృష్ణ రెడ్డి,మెస్త్రి శ్రీను,జేసిబి రాములు,గుండు రాములు తదితరులు పాల్గొన్నారు.

## 46 జీఓను రద్దు చేయాలని వినతి



సీఎంకి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యేలు

**దేవరకద్ర,జనవరి1 ప్రభాతవార్త:** 46 జీఓను రద్దు చేయాలని ముఖ్య మం త్రి రేవంత్‌రెడ్డిని దేవరకద్ర,మక్తల్ ఎమ్మెల్యేలు జి.మదు సూధన్‌రెడ్డి,వాకిటి శ్రీహరిలు కోరారు.ఈ సందర్భంగా వారు సోమవారం హైద్రాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కలిసి ఓ వినతిపత్రం అంద జేశారు.అలాగే ఈ జిఓపై ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రితో చర్చించారు. దీనికి ముఖ్యమంత్రి స్పందిస్తూ త్వరలో 46 జిఓ పై సమీంక్షించి తగు నిర్ణయం తీసుకొంటామని హామి ఇచ్చినట్లు కాంగ్రేస్ నాయకులు తెలిపారు.

## మాజీ మంత్రికి మాజీ ఎమ్మెల్యే శుభాకాంక్షలు



**దేవరకద్ర,జనవరి 01 ప్రభాతవార్త:** హైద్రాబాద్‌లో సోమవారం మాజీ మంత్రి,బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్‌కు మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలి పారు.ఈ సందర్భంగా పూల బొకేను అందజేశారు.

## శోభాయాత్రను విజయవంతం చేద్దాం

-బీజేపి నియోజకవర్గ ఇంఛార్జ్ కొండ ప్రశాంత్‌రెడ్డి

**దేవరకద్ర,జనవరి 1 ప్రభాతవార్త:** దేవరకద్రలో మంగళవారం నిర్వహించే అయోధ్య పూజిత అక్షింతల మహా శోభాయాత్రను విజయవంతం చేద్దామని దేవరకద్ర బీజేపి నియోజకవర్గ ఇంచార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి కోరారు.మంగళవారం ఉదయం 6లకు స్థానిక ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం నుండి ఈ యాత్ర ప్రారంభం అవుతుందన్నారు.పట్టణ పుర వీధులగూండా ఈయాత్ర కొనసాగుతుందన్నారు.కావునఈ పవిత్ర యాత్రలో పట్టణ ప్రజలందరూ పాల్గొనాలని కొండ ప్రశాంత్‌రెడ్డి కోరారు.

## సీఎం,స్పీకర్‌లకు శుభాకాంక్షలు తెల్పిన జీఎంఆర్



**భూత్పూర్,జనవరి1,ప్రభాతవార్త:** దేవరకద్ర ఎమ్మెల్యే జి మధు సూధన్‌రెడ్డి(జీఎంఆర్) సోమవారం నూతన సంవత్సర దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర రాజధానిలో హైదరాబాద్‌లోని రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నివాసంలో స్వయంగా కలిసి పుష్ప గుచ్ఛంను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఇదే విధంగా శాసనసభస్పీకర్ ప్రసాద్ కుమార్‌నుస్వయంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో వైద్య,సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలు, మహబూబ్‌నగర్ జిల్లా ఇంచార్జి మంత్రి దామోదర రాజనర్సింహాతో పాటు రాష్ట్ర మంత్రులు దుద్దిల్ల శ్రీధర్‌బాబు,పొన్నం ప్రభాకర్, సీతక్కలను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డితో జీఓ 46పై చర్చించారు.46జీఓ ను రద్దు చేయాలని సీఎంతో ఎమ్మెల్యే జీఎంఆర్ విన్నవించారు.

# కేంద్ర పథకాలతోనే పేదల అభ్యున్నతి



కేంద్ర పథకాలను వివరిస్తున్న బ్యాంక్ మేనేజర్

**చిన్నచింతకుంట,జనవరి 01 ప్రభాతవార్త:** వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని సంత బజారులో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమన్ని నిర్వహించారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నోడల్ అధికారి నరసింహరాజు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నంబిరాజు మాటాడుతూ నరెంద్రమోడీ సారథ్యంలో కేంద్ర ప్రభుత్వం పేదల అభ్యున్నతే ధ్యేయంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి పథకాలలో వీధి వ్యాపారస్తులకు బ్యాంకుల ద్వారా ముద్రయోజన, కుల వృత్తులకు విశ్వకర్మ యోజన పథకాలు ఎంతో దోహదపడతాయని బ్యాంకు మేనేజర్ నరసింహరాజు తెలిపారు. పేదలకు ఉజ్వల పథకం కింద సిలిండర్లు అందించారని గ్యాస్ ఏజెన్సీ నరసింహారెడ్డి తెలిపారు. కేంద్ర పథకాలను ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించుకొని సద్వినియోగం చేసుకోవాలని వైస్ ఎంపిపి సుమతి రమేష్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజా ప్రతినిధులు వివరించారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కుర్వ రమేష్, మండల అధ్యక్షుడు దశరథ్, గ్రామ సర్పంచ్ మోహన్‌గౌడ్, సెక్రెటరీ సంతోష్, ఎంపిటిసి ఉషారాణి, కో ఆప్షన్ మెంబర్ మహిమూద్, ఎఎన్ఎం పద్మ, మహిళా సమైక్య బుక్ కీపర్ కృష్ణవేణి, గ్రామస్తులు టీచర్ గోపాల్, గంజి వెంకన్న, వెంకటేష్, కుమ్మరి శ్రీను,ఆవుల రాజు,లంకలరవి,సూరి,దేవ, శ్రీకాంత్ యాదవ్, ముని,చంద్రి, శ్రీను,శంకర్, రాము, రవి, రాజు పాల్గొన్నారు.



అవగాహన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు

# మన్యంకొండకు పోటెత్తిన జనం

● మన్యంకొండలో స్వామివారికి భక్తుల కొత్త సంవత్సర పూజలు ● జిల్లా నలుమూలల నుండి తరలివచ్చిన భక్తులు

**దేవరకద్ర,జనవరి1 ప్రభాతవార్త:** జిల్లాలోని మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దావస్థానం సోమవారం జనసంద్రాన్ని తలపించింది. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లా నలుమూలల నుండి భక్తులు స్వామి వారి దర్శనానికి అధికసంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా దేవస్థానం కోనేరులో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకొన్నారు. కొంతమంది తలనీలాలు సమర్పించారు. అలాగే దేవస్థానం అనుబంద దేవాలయమైన శివాలయంలో కూడ భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలునిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులురాజేశ్,నరసింహ్మయ్య,పాలకమండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానందచారి,సిబ్బంది సుదర్శన్,నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.వేడుకలను పురస్కరించుకొని స్వామి వారిని వివిధ రకరకాల పూలతో పాటు ఆబరణాలతో సర్వాంగ సుందరంగా అలంకించారు. అలాగ దిగువకొండ వద్దనున్న శ్రీఅలివేలుమంగతాయారు,శ్రీ నరసింహ్మ స్వామి దావాలయాలలో కూడ భక్తులు పూజలు నిర్వహించారు. భక్తుల రాక సందర్బంగా దేవాలయాలలో అన్ని ఏర్పాట్లు చేశారు. ఆయా దేవాలయాలలో భక్తులు తయ యోగక్షేమాల కోసం ప్రత్యేక పూజలు చేశారు.



మన్యంకొండలో దర్శనానికి బారులు తీరిన భక్తులు

# చెరుకు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కె.రాజన్న

**అమరచింత,జనవరి 1,ప్రభాతవార్త:** విద్యుత్ ప్రమాదం వల్ల ఏడు ఎకరాలు చెరుకు పంట వీటితోపాటు డ్రిప్పు పూర్తిగా కాలిపోయి బూడిదైందని నష్టపోయిన రైతులకు ప్రభుత్వంతోపాటు కృష్ణవేణి చెరుకు ఫ్యాక్టరీ యాజమాన్యం చెరుకు రైతులను ఆదుకోవాలని కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కే రాజన్న డిమాండ్ చేశారు. సోమవారం అమరచింత పట్టణానికి చెందిన గొల్ల బాబు ఆత్మకూరు మండలానికి చెందిన నారాయణరెడ్డి తిరుపతిరెడ్డి చెరుకు రైతులకు సంబంధించిన ఏడెకరాల చెరుకు పంటలను పరిశీలించారు.ఈ సందర్భంగా కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రాజన్న మాట్లాడుతూ,కృష్ణవేణి ఫ్యాక్టరీ యాజమాన్యం చెరుకు లేబర్ను తక్కువ సంఖ్యలో తీసుకురావడం వల్ల చెరుకు పంట పండిన లేబరులేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే కృష్ణవేణి ఫ్యాక్టరీ యాజయాన్యం కటింగ్ లేబర్‌కు 560 రూపాయలు చెల్లించి ఎక్కువ సంఖ్యలో చెరుకు కటింగ్‌లేబర్ను తీసుకురావాలని ఆయన యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.చెరుకు రైతులకు కటింగ్ అయిన 30 రోజులలో కృష్ణవేణి ఫ్యాక్టరీ యజమాన్యం చెరుకు రైతుల ఖాతలో డబ్బులు జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.విద్యుత్ ప్రమాదం వల్ల రైతులు 4 లక్షల చెరుకు పంటనష్టం జరిగిందని అప్పులు చేసి చెరుకు పంట సాగు చేస్తే రైతులకు నష్టం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి ప్రమాదాలు నివారణ కై కృష్ణవేణి ఫ్యాక్టరి యజమాన్యం ఎక్కవ చెరుకు అలాగే లేబర్,ట్రాక్టర్ డ్రైవర్,చెరుకు కటింగ్ లేబర్ ఖుషి సంబంధించిన అలవెన్సు తక్షణమే అమలు చేయాలని ఆయన యజమాన్యాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి ఫ్యాక్టరీ అధికారి ఆసిఫ్,ఫీల్డ్ మేనేజర్ రాజు వీరితోపాటు చెరుకు రైతులు స్వామి,అరుణ్ కుమార్, బాబు,తిరుపతి రెడ్డి,నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



క్షవిద్యుత్ ప్రమాదం వల్ల కాలిపోయిన చెరుకు పంటల పరిశీలిస్తున్న చెరుకు రైతు సంఘం నాయకులు

# సామాజిక సేవలో ఆర్యవైశ్యులు ముందుంటారు

- ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ - ఆర్యవైశ్య మహాసభ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**కల్వకుర్తి, జనవరి 01, ప్రభాతవార్త:** సామాజిక సేవలో ఆర్యవైశ్యులు ముందుంటారని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ అన్నారు. ఆర్యవైశ్యులందరు ఐకమత్యంతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో 2024 నూతన సంవత్సర జిల్లా క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, వాసవీ కన్యాక పరమేశ్వరి దేవస్థాన చైర్మన్ జూలూరి రమేష్‌బాబు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బచ్చు రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆర్యవైశ్యులు సేవాభావంతో ప్రతి సందర్బంలో ముందడుగు వేసి ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి మానవ సేవే... మాధవ సేవ అనే విధంగా కార్యక్రమాల్లో పాల్గొని తోటి వారికి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ఆర్యవైశ్య కులంలో కూడా పేదవారు ఉన్నారని, వారిని అభివృద్ధి పర్చేందుకు ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధించి ఆర్యవైశ్యుల అభివృద్ధే ధ్యేయంగా ముందడుగు వేస్తామన్నారు. ప్రభుత్వం ఎన్నో కులాల ప్రజలను అభివృద్ధి పర్చేందుకు కార్పొరేషన్లను ఏర్పాటుచేసిందని, కార్పొరేషన్ ద్వారా అందించే రుణాలతో ఎంతో మంది అభివృద్ధి చెందుతున్నారని, ఆర్యవైశ్యులు మాత్రం తమ సొంత పనులు చేసుకొని అభివృద్ధి దిశగా కొట్టుమిట్టాడుతూ ముందుకు సాగుతున్నారని, అలాంటి ఆర్యవైశ్యులను ఆదుకోవడానికి ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతామన్నారు. సమాజంలో ఎక్కడైన దైవ కార్యక్రమాలు, సామాజిక సేవలో ఆర్యవైశ్యులు ముందుండి కార్యక్రమాలను నిర్వహించి తమ వంతు సేవాభావాన్ని ప్రదర్శించి అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ఆర్యవైశ్యులు సామాజిక సేవతో రాజకీయంగా అభివృద్ధి చెంది ఉన్నత పదవులను అవరోధించేందుకు కలిసి కట్టుగా ఏకతాటిపైకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లాలో ఆర్యవైశ్యుల సభ్యత్వాన్ని పెంచడంతో పాటు నూతన కమిటీ ఎన్నిక త్వరలోనే నిర్వహిద్దామన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కలిమిచెర్ల రమేష్, కోశాధికారి శివ్వ జగదీశ్వర్, అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, ఆర్గనైజింగ్ సెక్రటరి గంప శ్రీనివాస్, పీఆర్ఓ మిర్యాలరాజయ్యా, సభ్యులువాసశేఖర్, శివాలయం శ్రీనివాస్, వెంకటేష్, ప్రవీణ్, అవోపా అధ్యక్షులు సతీష్, వాసవీక్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్‌తో పాటుసంఖ్యలోఆర్యవైశ్య అనుబంధా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



ఆర్యవైశ్య మహాసభ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేస్తున్న దృశ్యం

# తిరుమలయ్య గుట్టను పర్యాటక కేంద్రంగా చేయాలి

● వనపర్తి బిజెపి టౌన్ అధ్యక్షుడు బచ్చురాము

**వనపర్తి టౌన్, జనవరి1, ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్నటువంటి తిరుమలయ్య గుట్ట మీదికి శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి రావడం జరిగింది. ఇక్కడ భారతీయ జనతా పార్టీ వనపర్తి టౌన్ అధ్యక్షుడు బచ్చు రాము నాయకత్వంలో ఇక్కడ రావడం జరిగింది. ఇక్కడ వచ్చిన వారి ఆశయం కోసం గతంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ను వారు గతంలో కలిశారు. ముఖ్య ఉద్దేశం తిరుమలనాథ స్వామియొక్క భక్తులు వేలాది లక్షలాదిమంది శ్రావణమాసంలో ఇక్కడ రావడం జరుగుతుంది.అదే విధంగా మనం ముఖద్వారంలో ఆంజనేయస్వామి గుడి ఉంది. అక్కడ దర్శించుకున్న తర్వాత పైకి వచ్చే ముందర ఈ గుట్ట కింది భాగంలో మరి ఆంజనేయస్వామి ఉంటాడు. అక్కడ కోనేరు ఉంటాది. శ్రావణమాసంలో యాదవులు దాసంగాలు చేయడం జరుగుతుంది. అదే విధంగా ఇక్కడ గ్రామాల నుంచి శ్రావణ మాసంలో పెద్దఎత్తున భక్తులు రావడం జరుగుతుంది. భారతీయ జనతా పార్టీ ఇక్కడ పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఒకటి అదే విధంగా పైన కళ్యాణమండపం ఏర్పాటు చేయడం ప్రధాన కోరిక ఏర్పాటు చేయాలని ప్రధాన సంకల్పంతో ఇక్కడ శ్రావణమాసంలో కూడా చాలామంది భక్తులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుంది. కాబట్టి ఈపర్యాటక కేంద్రం వనపర్తిజిల్లాకు తలమానికంగా ఉంది. తిరుమలయ్య గుట్టకు కావడానికి ప్రధాన కారణం భక్తుల కోరికలు ఏవైతే కోరుకుంటారో వారు మొక్కులు తప్పకుండా వారి కోరికలు నెరవేర్చే దేవుడు కనుక ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రం చేస్తే లక్షలాది మంది భక్తులు రావడం జరుగుతుంది. ప్రతినిత్యం దూప దీప నైవేద్యం అర్చనలు అభిషేకాలు జరిగే విధంగా ఎంతో ఇష్టమైన శ్రీ వెంకటేశ్వర స్వామిని వేలాది మంది భక్తులు దర్శించుకునే విధంగా త్రాగునీటి వసతి కల్పించాలని వనపర్తి భారతీయ జనతా పార్టీ టౌన్ అధ్యక్షుడు బచ్చు రాము కోరారు.





## నిరూపయోగంగా కూరగాయల మార్కెట్

**వనపర్తి టౌన్,జనవరి 1,ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలో గాంధీ చౌక్ 18 వార్డులో మహమ్మదియా మజీద్ దగ్గర లో కూరగాయలు మార్కెట్ ను కట్టాడం జరిగింది,కానీ అక్కర రానిదిగా తయారు అయినాది,ప్రజలు అవసరాల దృష్టిలో ఉంచుకొని కట్టి ఉంటే బాగున్నాడే కానీ కాంట్రాక్టు ల కోసం ఇది నిర్మాణం జరిగింది అని ప్రజలు అన్నారు. ఈ యొక్క నిర్మాణం అస్సాం పూర్తిగా మిగిలి పోవటంతో ఇక్కడ కూరగాయలు మార్కెట్ వ్యాపారులు వచ్చి వ్యాపారం చూసుకొని విధంగా లేకపోవడం ఎప్పుడు అవుతుందని అని నిరాశాతో ఉండిపోయిరు.రాత్రి పూట తాగొబోతులు వచ్చి అక్కడ మద్యం సేవించి గొడవలు జరగటం ఇలాంటి సంఘటనలు,ఎన్నో జరగాయి, మార్కెట్ పక్కన చెత్త చేద్దరం తో నిడ్డిపోయింది,పక్కన నివాసం ఉన్న ప్రజలు చాలా ఇబ్బందులు గురి అవుతున్నారు,ఇప్పుడు అయినా దీన్ని ఉపయోగంలో తీసుకోనిరావాలి అని అక్కడ నివాసం ఉంటున్న ప్రజలు వాపోయారు.

## నేడు ప్రజా పాలన గ్రామసభలు

**ఉప్పునుంతల, జనవరి 01 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా నేడు జనవరి 2 మంగళవారం మండలంలోని పెనిమిళ్ళ, సిబితండా, మర్రిపల్లి, ఉప్పరిపల్లి గ్రామాలలో అభయహస్తం గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ లక్ష్మణ రావు తెలిపారు. పెనిమిళ్ళ, సిబి తండాలో మండల పంచాయతీ అధికారి నారాయణ పర్యవేక్షణలో జరగగా, మర్రిపల్లి, ఉప్పరిపల్లి గ్రామాలలో తహసిల్దార్ తబితారాణి సమక్షంలో గ్రామసభలు జరుగుతాయని, ఆయా గ్రామాల ప్రజలు గ్రామ సభలకు హాజరై కార్యక్రమాలు విజయవంతం చేయాలని ఎంపిడిఓ లక్ష్మణరావు కోరారు.

## వేరుశనగకు గరిష్ట ధర



**వనపర్తి టౌన్,జనవరి1,ప్రభాతవార్త :** నూతన సంవత్సరంలో వ్యవసాయ మార్కెట్ యార్డులో వేరుశనగకు గరిష్ట ధర పలికింది.యార్డుకు వచ్చిన మేలిమి రకానికి చెందిన వేరుశనగకు క్వింటాల్ గరిష్ట ధర రూ.8,402 పలికింది.యార్డుకు 8,863 బస్తాలు వేరుశనగ వచ్చింది.వేరుశనగ మాదిరి రకానికి రూ.7,419 కనిష్ట ధర రూ.5,505 గా ధరలు పలికాయని మార్కెట్ కమిటీ కార్యదర్శి లక్ష్మయ్య గౌడ్ తెలిపారు.

## చెరువులో పడి ఒకరు మృతి

**ఉప్పునుంతల,జనవరి1 ప్రభాతవార్త:** మండలంలోని మామిళ్లపల్లి గ్రామానికి చెందిన బోయ పరమేష్ (28) అనే యువకుడు గ్రామ సమీపంలో ఉన్న ఊర చెరువులో పడి మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. బోయ పరమేశ్ ఆదివారం మధ్యాహ్నం ఇంటి నుంచి కనిపించకుండా పోయాడు. కుటుంబ సభ్యులు ఎంత వెతికినా దొరకలేదు. సోమవారం మధ్యాహ్నం తర్వాత చెరువులో వెతకగా శవం లభ్యమయింది. వెంటనే కుటుంబ సభ్యులు గ్రామస్తుల సహకారంతో వెలికితీశారు. మృతునికి ఈతరాదని గ్రామస్తులు తెలిపారు. మృతునికి భార్య లలితతో పాటు కూతురు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు.

## ఘనంగా బీఆర్ఎస్ నాయకుల జన్మదిన వేడుకలు

**భూత్పూర్,జనవరి 1,ప్రభాతవార్త:** భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) భూత్పూర్ మండల పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపిటీసీ గోప్లాపూర్ మేకల సత్యనారాయణ,మాజీ ఎంపిపి రాచూరి చంద్రమౌళిల జన్మదిన వేడుకలు సోమవారం భూత్పూర్ పట్టణ కేంద్రంలోని శ్రీరామలింగేశ్వరాలయంలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్‌తో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.సత్యనారాయణ, చంద్రమౌళిలకు శాలువలు,పూలమాలలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ మాట్లాడుతూ పార్టీకి ఎల్లవేళలా కష్టపడి చేస్తూ ఇరువురు నాయకులు అంకితభావంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించి పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్,బోరింగ్ నర్సింహులు,గడ్డం రాములు,పులగుర్ల మల్లేష్,గొడుగు వెంకటరాజు,సత్తూర్ అశోక్‌గౌడ్,రాముराథోడ్,సత్తూర్ రాకేష్‌గౌడ్,గడ్డం యాదయ్య,సత్తూర్ తిరుపతయ్యగౌడ్,వడ్లబ్రహ్మయ్య,బజార్ పరుశురాం,వి శ్రీశైలం,వి మునుస్వామి,మండి ఆటో వెంకటయ్య,సత్తూర్ కృష్ణయ్యగౌడ్,గడ్డం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే ఆల

**భూత్పూర్,జనవరి 1,ప్రభాతవార్త:** తెలంగాణ మాజీ ఐటి,పురపాలకశాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావును సోమవారంనూతన సంవత్సర దినోత్సవాన్ని పురస్కరించుకునిహైదరాబాద్‌లోని తెలంగాణభవన్‌లో దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డి స్వయంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సరశుభాకాంక్షలు తెలిపారు.ఇటీవల రాష్ట్రంలో పార్టీ ఓటమికి ప్రధాన కారణాలను ఇష్టాగోష్టిగా చర్చించినట్లు విశ్వసనీయగా తెలిసింది.

## ఎమ్మెస్సార్ క్లినిక్ సెంటర్ ప్రారంభం



**చిన్నంబావి,జనవరి01 ప్రభాతవార్త:** చిన్నంబావి మండల కేంద్రంలో ఎంఎస్ఆర్ ప్రైవేట్ క్లినిక్‌ను డా. రమేష్ ఆహ్వానం మేరకు ఫిజియోథెరపీ సెంటర్ ప్రారంభోత్సవాన్ని కెఎంఆర్ చారిటబుల్ ట్రస్టు అధినేత కొత్త కళ్యాణ్‌రావు రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు.మండల ప్రజలకు తక్కువ ధరకే అందుబాటులో ఫిజియోథెరపి ప్రైవేట్ సెంటర్ ఉండడం అదృష్టమని ఆయన అన్నారు.కార్యక్రమానికి చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శేఖర్ యాదవ్, మండలంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మండల ప్రజలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులకు పరామర్శ

**ధరూర్ జనవరి 1, ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన మొబైల్ షాప్ నరేష్ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందినవిషయం తెలుసుకున్న జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరితమ్మ మృత దేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట ఎంపిపి నజ్మానిస బేగం, శ్రీకాంత్ రెడ్డి, కుర్వ శ్రీనివాసులు, సవారన్న, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, జమ్మిచెడు రాము,గార్లపాడు మల్లేశ్, గంజి రాములు, పరమేశ్, రంగస్వామి గౌడ్, కృష్ణ, పరుశరాముడు, తదితరులు ఉన్నారు.



## ఎంపీడీఓ జయసుధ మృతి బాధకరం


మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్

**కల్వకుర్తి, జనవరి 01 ప్రభాతవార్త:** ప్రభుత్వ రంగంలో ఉద్యోగం చేసి ఎంతో మంది ప్రజలకు నిస్వార్థంగా సేవలందించిన ఎంపీడీఓ జయ సుధ మృతి బాధకరమని కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ అన్నారు. విధుల పట్ల ఎంపీడీఓ అంకితభావంతో పనిచేసే వారని, ఎంతో మంది ప్రజల మన్న నలు పొందిన ఎంపీడీఓ మృతి చెందడం మా అందరిని కలిచివే స్తుందన్నారు. సోమవారం తెల్ల వారు జామున యెన్నమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ ఎంపీడీఓ జయ సుధ మృతి చెందారు. విషయం తెలుసుకున్న కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యంలు వేర్వురుగా మృతురాలి కుటుంబానికి చేరుకొని మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అదే విధంగా కల్వ కుర్తి మున్సిపాలిటికి చెందిన కార్మికుడు గోరటి వెంకటయ్య అనారోగ్యం భారిన పడి మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని బృంగి ఆనంద్‌కుమార్ పరామర్శించి రూ.3వేలఆర్థిక సహాయం అందించారు. మృతుడు వెంకట య్య కుటుంబానికి మున్సిపాలిటి నుంచి సహాయ సహకారాలు అందిం చాలని మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. పరామర్శించిన వారిలో కౌన్సిలర్లు గోరటి శ్రీనివాసులు, చిన్న, బాలునాయక్, కోఆప్షన్ సభ్యులు సాబేర్, మాజీ కౌన్సిలర్ మబ్బు రామరాజు, మాజీ ఎంపీటీసీ రాంపర్వతాలు, నాయకులు పడకంటి వెంకటేష్, శివ తదితరులు ఉన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మంత్రి జూపల్లి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 01, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలి పారు. సోమవారం సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాద పూర్వ కంగా కలిసి ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రభుత్వం అమలు చేసే పథకాలపై చర్చించినట్లు తెలిపారు.

## శ్రీ.శ్రీ.శ్రీమల్దకల్ తిమ్మప్ప స్వామివారిని దర్శించుకున్న గొంగళ్ల రంజిత్ కుమార్



**మల్దకల్, జనవరి 01, ప్రభాతవార్త:** గద్వాల్ నియోజకవర్గంలో మల్దకల్ మండల కేంద్రంలో శ్రీ మల్దకల్ తిమ్మప్ప స్వామి జాతర సందర్భంగా స్వామి వారిని దర్శించుకున్న నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ గద్వాల్ నియోజకవర్గ ప్రజల పట్ల ఉండాలని కోరారు. నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాకన్వీనర్ బుచ్చిబాబు, ప్రేమ్ రాజ్, ఉప్పరి కృష్ణ, గోపాల్, హనుమేష్,పరుశురాం, లక్ష్మన్న, చాకలి రాముడు, మొగ్గి లక్ష్మన్న, చిన్న నరసింహులు, పూజారి మల్దకల్, పూజారి తిమ్మప్ప కార్య దర్శి లవన్న,శ్రీనివాస్ యాదవ్,విజయ్ కుమార్, మండల అధ్యక్షుడు విష్ణు, లక్ష్మన్న,వెంకట్ రాములు,బలరాం, భీమన్‌గౌడ్,రాజు, నాగరాజు, లక్ష్మయ్య, వీరన్న, భూపతి, ఏసు, అంజి, మునేప్ప, తిరుపతన్న, సర్వేసు, అవని శ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న వనపర్తి ఎమ్మెల్యే దంపతులు



**వనపర్తి టౌన్ జనవరి1 ప్రభాతవార్త:** నూతన సంవత్సరాన్ని పురస్కరించు కుని కొత్త సంవత్సరం మొదటి రోజున వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, తూడి శారదారెడ్డి దంపతులిద్దరు సోమవారం ఉదయం శ్రీ.శ్రీ.శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని మొక్కు తీర్చుకున్నారు. వన పర్తి నియోజకవర్గం ప్రజలు సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.

## ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం


ప్రధాని మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించిన వాల్మీకి సంఘం నాయకులు

**ఇటిక్యాల,జనవరి 1 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో సోమవారం మండల వాల్మీకి సంఘం నాయకుల ఆధ్వర్యంలో ప్రధాని నరెంద్రమోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈనెల 22న వైభ వంగా అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహి స్తుండగా అయోధ్యలో కొత్తగా నిర్మించిన ఎయిర్ పోర్టుకు అయోధ్య ఇంటర్నే షనల్ మహర్షి వాల్మీకి విమానాశ్రయంగా ప్రధాని నరేంద్రమోడీ నామకరణం చేశారు. అందుకు కృతజ్ఞతగా వాల్మీకి సంఘం నాయకులు బిజెపి పార్టీ నాయకులు కలిసి ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వ హించి మోడీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తిమ్మాపురం నారాయణనాయుడు, మాజీ సర్పంచ్ సత్యం, ధర్మవరం నారాయణ నాయుడు, తిమ్మన్న నాయుడు, బి. సత్యం, రవి, కిశోర్‌నాయుడు, వాసు, సూర్యనాయుడు, నాగేష్, బిజెపి పార్టీ నాయకులు కెకెరెడ్డి, జగదీష్‌రెడ్డి, సంపత్ ఆ గ్రామాల వాల్మీకి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మంత్రులను కలిసిన నేతలు



**కొత్తకోట,జనవరి1, ప్రభాతవార్త:** తెలంగాణ సచివాలయంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నేత రాచాల యుగంధర్‌గౌడ్,కొత్తకోట ఎక్సైజ్ సిఐ బిక్కి ఓంకార్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కృష్ణ రెడ్డిలు రాష్ట్ర వైద్య ఆరోగ్య,సైన్స్ అండ్ టెక్నాలజీ మహబూబ్‌నగర్ జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు శ్రీదామోదర్ రాజనర్సింహ,ఐటీ మరియు పరిశ్రమలు, శాస నసభ వ్యవహారాలశాఖ మంత్రివర్యులు శ్రీదుదిల్ల శ్రీధర్ బాబు,రాష్ట్ర రోడ్డు రవాణా,బీసీ సంక్షేమ శాఖల మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని ఆకాంక్షిం చారు.ఈ కార్యక్రమంలో శ్రీను, జేసిబి రాములు,రాములు పాల్గొన్నారు.

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు


ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం













**వెల్దండ, జనవరి01 ప్రభాతవార్త:** నూతన సంవత్సరాన్ని పురస్కరిం చుకొని మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని దేవాలయాలను దర్శిం చుకున్నారు. మండల పరిధిలోని గుండాల అంబరామలింగేశ్వర స్వామి దేవాలయం సోమవారం భక్తులతో కిటకిటలాడింది. నూతన సంవత్స రాన్ని పురస్కరించుకొని భక్తులు అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వ హించి భక్తిభావాన్ని చాటుకున్నారు.కార్యక్రమంలో పూజారులు శివప్రసా ద్‌శర్మ,సంతోష్‌శర్మ, నరహరి, సురేష్‌శర్మ తదితరులు ఉన్నారు.

**ఇటిక్యాల,జనవరి 1 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కోదండ రామా లయం సరస్వతి ఆలయం, ఆంజనేయస్వామి ఆలయంలో సోమవారం భక్తులతో సందడి నెలకొంది. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని భక్తులు ఆలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. 2023కి బైబై చెప్పి 2024 సంవత్సరం ఆరంభానికి స్వాగతం చెప్పి సంవత్సరంలో అందరికి మంచి శుభం జరగాలని స్వామివార్లను భక్తులు కోరుకున్నారు. ఆలయంలో భక్తులచే అర్చకులు ప్రత్యేక పూజలు చేయించారు.

**ఉప్పునుంతల,జనవరి 1 ప్రభాతవార్త:** మండలంలో న్యూఇయర్ వేడు కలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. వేకువ జామున నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఇళ్ల ముందు మహిళలు 2014 సంవత్సర ముగ్గులు వేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆలయాలకు ప్రత్యేక పూజలు చేశారు.

**దేవరకద్ర,జనవరి 1 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలో సోమవారం నూతన సంవత్సర సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో పెద్ద ఎత్తున కేకులు కట్‌చేసి వేడుకలను జరుపు కొన్నారు.తయ యోగక్షేమాలకోసంమంగలంలోని ఆయా దేవాలయాల లో ప్రత్యేక పూజలు చేశారు.కేకల కోసం ఆయా గ్రామా లలో ప్రజలు చాలా ఆసక్తి కనబరిచారు.దేవరకద్రతో పాటు కౌకుంట్ల మండలంలో కూడ నూతన సంవత్సర సంబరాలను ఘనంగా నిర్వహించారు.

**వనపర్తి టౌన్,జనవరి 1,ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కార్యాలయం ముందు 2024 నూతన సంవత్సరం వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయ కులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు అందరు కలిసి నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి నాయకులు ఒకరికి ఒకరు కేకు తినిపించుకొని వనపర్తి జిల్లా ప్రజలకు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.వనపర్తి పట్టణానికి చెందిన బిజెపి పార్టీ నుండి బి కృష్ణ కౌన్సిలర్ పరశురాం కాంగ్రెస్ పార్టీలోకి చేరిన తర్వాత మొదటిసారిగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి వచ్చిన సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువ కప్పి ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ వనపర్తి పట్టణ అధ్యక్షులు డి కిరణ్ కుమార్ అడ్వకేట్ వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసి డెంట్ కదిరే రాములు రాష్ట్ర మైనార్టీ నాయకులు కమ్మర్ మియా అత్తర్ అనీష్ మత్స్యకార జిల్లా అధ్యక్షులు నందిమల్ల యాదయ్య మైనార్టీ జిల్లా అధ్యక్షులు సమ్మద్ మియా బి కృష్ణ కౌన్సిలర్ పరుశురాం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దివాకర్ యాదవ్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాబా భాస్కర్ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేట ర్ డివెంకటేష్ ఎన్ఎస్‌యు ఐజిల్లా అధ్యక్షులు రోహిత్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు జానకి రాములు ఎస్టీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎల్లయ్య యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రాగి అక్షయ్ యూత్ కాంగ్రెస్ పట్ట ణ ప్రధాన కార్యదర్శి నరసింహ నాగార్జున నాగరాజ్ మెంటేపల్లి రాము లు గంధం చిట్టెమ్మ మండలనాయకులు గోపాల్పేట్ మండల అధ్యక్షులు గణేష్ గౌడ్ గోపాల్పేట మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ రెడ్డి అబ్దుల్లా వెంకటేష్ డి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

**చిన్నంబావి,జనవరి 1 ప్రభాతవార్త:** చిన్నంబావి మండల కేంద్రంలో నూతన సంవత్సర వేడుకలు క్రీస్తు సంఘం చర్చిలో పాస్టర్ యాకోబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 2024 సంవత్సరంలో ప్రజలం దరికి మంచి జరగాలని ప్రభువు దీవెనలు, ఆశీర్వాదాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఏసుక్రీస్తు దేవుని ప్రార్థించారు. కార్యక్రమంలో ముఖ్య అతి థిగా మీ శ్రేయోభిలాషి ఫౌండేషన్ డైరెక్టర్ పెరుమాళ్ళ శ్రీనివాస్ హాజర య్యారు. కేక్ కట్‌చేసి నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేశారు. ప్రార్థన మందిరానికి మైక్‌సెట్ అందజేయనున్నట్లు ఆయన తెలియజేశారు. అనంతరం యాకూబ్ పాస్టర్‌కు, పెరుమాళ్ళ శ్రీనివాస్‌కు నిర్వాహకులు నరసింహ, వెంకటస్వామి, శేఖర్‌లు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో అబ్ర హాం, జ్యోతి, రుతమ్మ, ఎలిశమ్మ, సరళ, మధులతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల క్రీస్తు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

**బిజినేపల్లి,జనవరి1 ప్రభాతవార్త:** నూతన సంవత్సర వేడుకలు మండ లంలోని అనిన గ్రామాల్లో అంబరాన్నంటాయి. చాలా మంది తమ కుటుంబాలతో కలసి కొత్త ఏడాది వేడుకలు నిర్వహించుకోగా, మరోవైపు యువత ఆనందాన్ని రెట్టింపు చేసేలా హోటళ్ళు, మిరుమిట్లు గొలిపేలా ఈవెంట్లు నిర్వహించాయి. అర్ధరాత్రి దాటేదాక రోడ్లపై తిరుగుతూ, పటాకులు కాలుస్తూ కేకులు కట్‌చేస్తూ కొత్త సంవత్సరనికి ఆహ్వానం పలికారు. తెల్లవారుజాము నుంచే ఆలయాలు భక్తులతో కిటకిటలా డాయి. చిన్న,పెద్ద తేడా లేకుండా ఆలయాల్లో ప్రత్యేక పూజల్లో పాల్గొ న్నారు. వట్టెం పాలెం ఆలయాల్లో భక్తుల తాకిడిని దృష్టిలో పెట్టుకొని కమిటీలు ప్రత్యేకంగా ఏర్పాటు చేశాయి. చిన్న,పెద్ద తేడా లేకుండా ఒకరికొకరు ఆంగ్ల నామ సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ఒకరినొకరు పలకరించుకున్నారు. మొత్తం మీద నూతన సంవత్సరంలో అన్ని శుభాలే కలగాని కోరుకుంటూ తమ ఇష్టదైవాలను ప్రార్థించారు.

**మూసాపేట,జనవరి 1 ప్రభాతవార్త:** మూసాపేట మండల కేంద్రంలోని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కండక్టర్ నారాయణ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం మధ్య రాత్రి పాత సంవత్సరమైన 23కు వీడుకోలు పలుకుతూ 24 సంవత్సరానికి ఆహ్వానాన్ని పలుకుతూ కేకును కట్‌చేసి సంబరాలు నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో నాయకులు ఎన్. తిరుపతయ్య గౌడ్, ఖలీల్, పాషా సలాం,లక్ష్మయ్య కలీం, రామస్వామి పాల్గొన్నారు.

**ధరూర్ జనవరి1 ప్రభాతవార్త;** మండల పరిధిలోని పెద్దపాడు గ్రామం లోని ఎం.బి బేతన చర్చి నందు నూతన సంత్సర 2024 వేడుకలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ హాజరై కేక్ కట్టింగ్ చేసి నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బండ్ల లక్ష్మీదేవి చంద్రశేఖర్ రెడ్డి,ఎంపిపి నజ్మూనిస బేగం, గోనుపాడు శ్రీనివాస్‌గౌడ్, గ్రామ నాయకులు తోట రాముడు, తెలుగు హన్మంతు,తెలుగు రాముడు,గోపాల్,శివ, నరసింహులు, వెంకటన్న, చిన్నపాడు సర్పంచ్ ఆంజనేయులు, హన్మంతు,జమ్మిచేడే రాము, గార్ల పాడు మల్లేష్, గంజి రాములు, కృష్ణ తదితరులు ఉన్నారు.

**నారాయణపేట ప్రతినిధి,జనవరి 1 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా నర్వ మండల ప్రజలు నూతన సంవత్సర వేళ సంతోషంగా ఉండాలని సి. కురుమయ్య సోమవారం మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు సుఖ, సంతోషాలతో , ఆనందాల నడుమ వేడుకలు నిర్వహించుకున్నప్పుడే మాకు పండగ రోజని, నూత న సంవత్సరాన్ని పురస్కరించుకుని కేక్ కట్‌చేసి మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల సంతోషాలే మనకు వేడుకలని ప్రజల శాంతి భద్రతతో పాటు సమాజంలో జరుగుతున్న వివిధరకాల నేరాల గురించి చైతన్యపరుస్తూ ప్రజల రక్షణలో ఎల్లవేళలా ముందుంటాం అన్నారు. గతేడాది కన్నా మెరుగైన ఫలితాలు రాబట్టుకు నేందుకు, వృత్తి నైపుణ్యాలను మెరుగు పరచుకుని పెరిగిన సాంకేతిక తను వినయోగించుకుని మరిన్ని మంచి ఫలితాలు రాబట్టడానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎఎస్సై రాజేష్, కానిస్టేబుల్ శ్రీకాంత్, యుగెందర్‌రెడ్డి, రఘు పాల్గొన్నారు.

## బోడ గట్టుపై చిరుత సంచారం

### ●ఆందోళనలో గ్రామస్తులు


చిరుతపులి నివాసం ఉంటున్న బోడగట్టు

**ఖిల్లా ఘనపురం మండలం,జనవరి1, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మలికిమ్యాన్ పల్లి గ్రామం పక్కనే ఉన్న బోడగట్టుపై చిరుత పులి తిరు గుతూ సోమవారం ఉదయం నుండి గ్రామస్తులను భయభ్రాంతులకు గురి చేసింది.దీక్ష సాక్షులు గ్రామస్తులు కథనం ప్రకారం ఆదివారం సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో వసరం తాండ బద్రు గొర్రెలను మేపుతుండగా అకస్మాత్తుగా గొర్రెలపై దాడి చేసి చిరుత ఒ గొర్రెలు ఎత్తుకుపోయింది. చీకటి పడటంతో సోమవారం ఉదయం 15 మంది యువకులు కర్రలు తీసుకుని బుడగట్టుచుట్టు వెతికారు.చిరుత నివాసం ఏర్పరచుకున్నది అని అనుమానం ఉన్న గుహలో వెతికి చూడగా మృతిచెందిన గొర్రె కలేబరాన్ని గుర్తించారు.సాయంత్రం గుహ నుండి చరితపులి గట్టు పైకి ఎక్కి గంటసే పు అక్కడే పడుకుంది గ్రామస్తులు ఎంద అర్చనా కూడా భయపడకుండా అక్కడే ఉండడం గ్రామస్తులను భయాందోళనకు గురిచేస్తుంది చీకటి పడు తుండటంతో గ్రామస్తులు టార్చ్ లైట్ లు తీసుకొని చిరుతపులు ఉన్న ప్రాంతంలో లైట్లు వేయడంతో చిరుత గుట్టపై నుండి కిందకు దిగడం నుంచి కేకలు వేశారు. గత 20 రోజులుగా మలికి మియన్పల్లి గ్రామ పరిస రాలు గుట్టల్లోనే చిరుత పులి తిరుగుతోందని గ్రామస్తులు చెప్పారు.15 రోజుల క్రితం అటవీ శాఖ అధికారులు ఈర్లతాండవైపు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.ఒకే చోట చిరుత పులి ఉండదని సెంచరిస్తూ ఉంటుందని వెళ్లిపోయి ఉంటది లే అని సీసీ కెమెరాలు తొలగించారు.గత నెల 28 న నల్లగట్టు ప్రాంతంలో రైతుకు చెందిన కుక్క పై చిరుత మళ్లీ దాడి చేసింది. తిరిగి మల్కిమియన్ పల్లి బోడగట్టు పై చిరుత పులి దర్శనం ఇవ్వడంతో గ్రామస్తులు అందరూ భయంతో వణికిపోయారు.అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇస్తున్న చిరుత పులిఫోటోలో తీసి పంపిస్తే భోనాలు ఏర్పాటు చేస్తామని చెప్తున్నారు.చిరుత పులిని ఫోటోలు తీయడం సాధ్యం కాదని అధికారులు బోను ఏర్పాటు చేసి చరితపులని బంధించాలని గ్రామస్తులు అటవీ శాఖ అధికారులు వేడుకుంటున్నారు.


చిరుత దాడిలో గాయపడిన కుక్క


చిరుత పులి దాడిలో మృతి చెందిన గొర్రె

## ఘనంగా సింగిల్‌విండో డైరెక్టర్ బోజ్యానాయక్ జన్మదిన వేడుకలు


సింగిల్‌విండో డైరెక్టర్ బోజ్యానాయక్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**బాలానగర్,జనవరి 01 ప్రభాతవార్త:** బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సింగిల్‌విండో డైరెక్టర్ భుజ్యానాయక్ జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. సోమవారం ఈ మేరకు బాలానగర్ మండల కేంద్రంలోని భుజ్యానాయక్ పామ్ హౌస్‌లో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథులుగా జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. రాజకీయంగా అంచెలంచెలు ఎదుగుతున్న భుజ్యానాయక్ భవి ష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్‌రెడ్డి (కెఎస్ఆర్),వెంకటేశ్వర్‌రెడ్డి, హరిసింగ్ నాయక్, యాదయ్యగౌడ్, రఫీక్, ఉపసర్పంచ్ అమర్‌సింగ్ నాయక్, మాజీ సర్పంచ్ సోమ్లనాయక్, హాతిరాంనాయక్,చిన్నరేవల్లి రాఘవేందర్‌గౌడ్, పోచమ్మ గడ్డతండా శ్రీను నాయక్, పాండుచౌహాన్, వడిత్య శేఖర్ నాయక్ పాల్గొన్నారు.

## 7 నుంచి యాభా దర్గా ఉర్సు ఉత్సవాలు

### దర్గా పీఠాధిపతి కిజర్ బిన్ హుస్సేన్ వెల్లడి

**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి 01 ప్రభాతవార్త:** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న హజ్రత్ ఖాజా అబ్దుల్లా బిన్ సిద్ధిఖ్ చిస్తీ వా మిర్జాయి కలందరి ఉర్సు ఉత్సవాలు జనవరి 7వ తేదీ నుండి ప్రారంభమవుతాయని దర్గా పీఠాధిపతి కిజర్ బిన్ హుస్సేన్ పేర్కొన్నారు. ఈనెల 7న గుసులే షరీఫ్ అన్నదానం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా ఈనెల 8న సాయంత్రం 4 గం.లకు గంధోత్సవం (సందల్ షరీఫ్), బాదేపల్లి మున్సిపాలిటీ పరిధి లోని 7వ వార్డు అబ్దుల్ కలాం కాలనీ నుంచి పీఠాధిపతి కిజర్ బిన్ హుస్సేన్ నివాసం నుంచి ప్రారంభమై బాదేపల్లి గాంధీచౌక్ మీదుగా కూరగాయల మార్కెట్ రోడ్డు, నేతాజీ చౌరస్తా వద్ద నుంచి ఫజల్ బండ ా, బాలికల కళాశాల దగ్గర నుంచి పెద్దఎత్తున గంధోత్సవం సందల్ షరీఫ్ దర్గాకు చేరుకుంటుందని దర్గా పీఠాధిపతి కిజర్ బిన్ హస్సన్ పేర్కొన్నారు. గంధం సమర్పించిన భక్తులకు అన్నదానం దర్గా షరీఫ్‌లో నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. 9వ తేదీన దీపారాధన దర్గాలో నిర్వహించడం జరుగుతుందన్నారు. 10వ ఖత్మె ఖురాన్ పఠనం చేసిన అనంతరం ఉత్సవాలు ముగుస్తాయని పేర్కొన్నారు. ఈ ఉర్సు ఉత్సవాలకు భక్తులు కర్నాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, హైదరాబాద్ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తారని దర్గా పీఠాధపతి కిజన్ బన్ హస్సన్ పేర్కొన్నారు. భక్తులకు అన్ని విధాలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

## ఆనందగిరిపై అయ్యప్ప శరణుఘోష

**బిజినేపల్లి,జనవరి 01 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఆనందగిరిపై వెలసిన అయ్యప్ప ఆలయం అయ్యప్ప శరణు ఘోషతో ఓలలాడింది. అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం అయ్యప్పస్వామి వారికి అభిషేక కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధల మధ్య నిర్వహించారు. రఘు పతిశర్మ గురుస్వాముల వేద మంత్రోచ్ఛరణల మధ్య అయ్యప్ప స్వా ములు, హర హర సుతన,స్వామియే శరణం అయ్యప్ప శరణం అంటూ అయ్యప్పస్వామి శరణు ఘోషతో ఆనందగిరి కొండ శరణు ఘోష పెట్టింది. పెద్ద సంఖ్యలో అయ్యప్ప దీక్షాధారులు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు. రఘుపతిశర్మ గురుస్వామిలా ఆధ్వర్యలో పదునెట్టాంబడికి మహా పడిపూజనిర్వహించారు. మహా పడిపూజ అనంతరం గురు స్వాములు మాట్లాడుతూ మానవ జన్మకి పరమార్థం మోక్షాన్ని పొంద డమే అందువలన ఆధ్యాత్మిక సాధనలో అనుక్షణం అడ్డు తగిలే కామ, క్రోధ,లోభ,మోహ,మద, మాత్సర్యాలనే అరిషడ్వర్గాలని అధిగమించడం కోసమే అయ్యప్ప దీక్షను వహించాల్సి ఉందన్నారు. జీవానాం నరజన్మ దుర్లభంసకల చరాచర జీవరాశులన్నింటికన్నా మానవుడే శ్రేష్టుడు గనుక, ఋషి అంతటి వాడవ్వాల్సిన మనిషి మసై, బూడిదై పోకూడదని, ఈ జన్మలోనే ముక్తిని పొంది మానవుడు తన జన్మను చరితార్థం చేసుకో వాలనే ఉద్దేశంతో 41 రోజులు దీక్షను ఆచరించి, ఆ దీక్షలో పొందిన ఆధ్యాత్మిక, ఆనంద, అనుభవాలను మానవుడు తన జీవిత కాలమంతా పొంది తద్వారా మోక్షాన్ని పొంది తరించాలన్నదే భగవంతుని ఆంతర్యం అని చెప్పారు.ఈ దీక్షా కాలంలో కఠిన బ్రహ్మచర్యాన్ని, శీతలోదకస్నానం (చీకటి స్నానం),భూతల శయనం,ఏకభుక్తం, స్వయంపాకం వంటి పలు నియమాలు పాటించాలన్నారు కుల, మత భేదాలకు అతీతంగా, జాతి, భాషలవ్యత్యాసం లేకుండా శాంతిప్రియులై, నియమ నిబంధనలతో కూడినజీవన విధానముతో,నిరంతరంభగవంతుని ధ్యానిస్తూ, సేవలు చేస్తూ జీవన శైలిని సుగమనము చేసుకోవటమే అయ్యప్ప దీక్షలోని ప్రాశస్త్యం వివరించారు. మానవుని మానసిక ప్రవృత్తులను, ఇంద్రియ వికారములను, భవధారలను, భగవంతుని వైపునకు మరల్చి నిత్యా నందమును అతి సహజముగా సిద్ధింపజేయుటే అయ్యప్ప దీక్షలోని విశిష్టతఅని చెప్పారు.కార్యక్రమాల్లో అయ్యప్ప గురుస్వాములు పులెం దర్‌రెడ్డి,శ్రీనివాసులు,తిరుపతయ్య, నరెందర్, అంజి, వెంకటయ్య, రాజు, శంకర్, గుబ్బరవి, కత్తె అంజి అయ్యప్ప సేవాసమితి సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అభివృద్ధిచేయలేక అసత్య ప్రచారాలు

**వనపర్తి ప్రతినిధి, జనవరి1, ప్రభాతవార్త:** ప్రజల చిరకాల వాంఛ అయిన రోడ్ల విస్తరణ పూర్తయి పట్టణం సుందరంగా కనిపిస్తుంటే సహిం చలేక మాయమాటలతో గెలిచి గతంలో జరిగిన అభివృద్ధిని మించి అభి వృద్ధి చేయలేక ప్రజలను కాంగ్రెస్ పార్టీ తప్పుదోవ పట్టించడాన్ని మున్సి పల్ చైర్మన్ గట్టు యాదవ్ తీవ్రంగా ఖండించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో స్థానిక నాయకులతో కలిసి ఆయన మాట్లా డారు. రోడ్ల విస్తరణలో భాగంగా పుట్‌పాత్ వ్యాపారస్థులకు శాశ్వత నిర్మాణాలు కట్టించడం జరిగిందని, అందులో భాగంగా రాజీవ్‌చౌరస్తాలో కూడా శాశ్వత నిర్మాణాలు చేస్తామని చెప్పగా వ్యాపారస్థులు మమ్మల్ని నమ్మి స్వచ్ఛందంగా షాపులు తొలగించుకున్నారని ఎన్నికలు రావడం చేత ఆలస్యం జరిగిందన్నారు. వ్యాపారస్థుల కోరిక మేరకు వాళ్ల యదా స్థానంలో నిర్మించుకోవడానికి ఒక మేస్త్రీని నియమించుకుని నా ముందు వారికి కొంత అడ్వాన్స్‌గా ఇవ్వడం జరిగిందని దీని సాకుగా తీసుకుని కాంగ్రెస్ వాళ్లు చైర్మన్ లంచం తీసుకున్నాడని ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.40 ఏండ్లుగాఉన్న వ్యాపారస్థులను కాద ని కాంగ్రెస్ వారు తమ అనుచరులకు షాపులు కెటాయించడానికి లేని పోని ఆరోపణలు చేస్తూ తమ పబ్బం గడుపుకోవాలని, కాంగ్రెస్ వాళ్లు జరుగుతున్న అభివృద్ధికి సహకరించి కొత్తగా అభివృద్ధి పనులు చేసి ప్రజల మెప్పు పొందాలని హితువు పలికారు. మున్సిపల్ చైర్మన్ వెంట కౌన్సిలర్లు పాకనాటి కృష్ణయ్య, బండారు కృష్ణ, నాగన్న యాదవ్, నాయకులు తిరుమల్, రహీం,గోపాల్ యాదవ్, డానియల్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని, మంత్రి సీతక్కను కలిసిన ఎమ్మెల్యే

**నారాయణపేట ప్రతినిధి,జనవరి1 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, అదేవిధంగా గిరిజన సంక్షేమశాఖ మంత్రి సీతక్కలను మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కలిసి వారికి పుష్పగుచ్ఛం అంద జేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.





# మల్లికార్జునస్వామికి ఎమ్మెల్యే సునీతారెడ్డి పూజలు

**నర్సాపూర్, జనవరి 1, ప్రభాతవార్త:** నర్సాపూర్ పట్టణంలో రెండు రోజులుగా యాదవ సంఘ అధ్వర్యంలో కొనసాగుతున్న శ్రీకేతకీ భ్రమరాంబిక సహిత మల్లికార్జునస్వామి ఆలయం వార్షికోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ వార్షిక ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి శ్రీమల్లికార్జునస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డికి పూజారి హరిప్రసాద్ శర్మ పూర్ణ కుంభంతో స్వాగతం పలకగా వార్షికోత్సవ నిర్వాహకుల మాచునూరి మల్లేష్‌యాదవ్, రాజుయాదవ్ తదితరులు ఘనస్వాగతం పలికారు. మరకత మల్లిఖార్జునస్వామికి ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా యాదవ సంఘం సభ్యులు ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డిని శాలూవాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, మాచునూరి మల్లేష్‌యాదవ్, రాజుయాదవ్‌తో పాటు మాజీ జడ్‌పిటీసీ చౌటి మాధవి జగదీశ్వర్, మున్సిపల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్, కౌన్సిలర్ రాంచందర్, రుక్కమ్మ, పంబళ్ళ బిక్షపతి, మాజీ ఎంపిటిసీ సత్యంగౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుల బోగ చంద్రశేఖర్, నాయకులు సూరారం నర్సింలు, జ్ఞానేశ్వర్‌గుప్త, షేక్ హుస్సేన్, చౌటి బాల్‌రాజు, గోవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, నర్సాపూర్ యాదవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి



అయోధ్య రామజన్మభూమి అక్షింతలు పంపిణీ చేస్తున్న రామ భక్తులు

## హద్నూర్‌లో గడప గడపకు అయోధ్య అక్షింతలు

**న్యాల్‌కల్, జనవరి 1, ప్రభాతవార్త:** ఉత్తర్‌ప్రదేశ్‌లోని అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ఆధ్వర్యంలో హద్నూర్ గ్రామానికి చేరుకున్న అక్షింతలను ఆదివారం గడప గడపకు అందించారు. అక్షింతల వితరణను పురస్కరించుకుని గ్రామస్థులు ఇళ్లముందు కల్లాపి చల్లుకుని, రంగు రంగు ముగ్గులతో వాకిళ్లను అందంగా ముస్తాబు చేశారు. ఉదయం గ్రామంలోని శ్రీరామ భక్తుడు ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి 108 సార్లు సామూహికంగా శ్రీరామ జయ రామ జయ జయ రామ విజయ మహా మంత్రాన్ని, హనుమన్ చాలీసాను పఠించి అయోధ్య అక్షింతలు, రామ మందిర చిత్రపటాలను, కాషాయ జండాలను చేతబూని శ్రీరామ విజయ మహా మంత్రాన్ని ఆలపిస్తూ గ్రామంలోని గడపకు గడపకు చేరుకుని అక్షింతలు అందచేశారు. అక్షింతలతో ఇంటికి చేరుకున్న రామ భక్తులకు ఇంటి గృహమణులు మంగళ హారతితో స్వాగతం పలుకగా రామ భక్తులు అక్షింతలు, రామ మందిర చిత్ర పటాన్ని బహుకరించారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు గ్రామంలోని ప్రతి ఇంటికి అయోధ్య అక్షింతల పంపిణి కార్యక్రమం పూర్తయింది.

## మాజీ మంత్రికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు



మాజీమంత్రి నూతనసంవత్సరం శుభాకాంక్షలుతెలుపుతున్న ఎమ్మెల్యే

**జహీరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:** నూతన సంవత్సరం 2024ను పురస్కరించుకుని మాజీ మంత్రి హరీష్‌రావును ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని హరీష్‌రావు నివాసానికి చేరుకున్న ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు (ఎమ్మెల్యే సతీమణి, కుమారుడు) మాజీ మంత్రికి పూల బొకేను అందించి హ్యాపీ న్యూఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. ఇదిలాఉండగా హైదరాబాద్‌లో ఎంపి బిబి పాటిల్, బ్రూవరీస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవిప్రసాద్‌లను కలుసుకుని నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

## న్యాల్‌కల్‌లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర



వికసిత్ భారత్ సంకల్ప క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**న్యాల్‌కల్, జనవరి 1, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో సోమవారం వికసిత్ భారత్ సంకల్పయాత్రను నిర్వహించారు. కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై మొబైల్ వ్యాన్‌లో ఆడియో వీడియో రూపంలో ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు. ఈ సందర్భంగా గ్రామంలో మన సంకల్పం వికసిత భారత్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. వికసిత్ ఆరత్ సంకల్ప యాత్రను పురష్కరించుకుని వ్యవసాయ అధికారులతో కలిసి డ్రోన్ స్ప్రే డెమో నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామంలోని ఎస్‌బిఐ మేనేజర్ విశ్వేశ్వర్, ఏఈఓ ఈనా రాథోడ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, అంగన్‌వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



పద్మశాలి సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘం నేతలు

**జహీరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:** పద్మశాలి సంఘం నూతన సంవత్సరం 2024 క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు. పట్టణంలోని పద్మశాలిభవనంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సంఘం బాధ్యులు నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కపిల్ చిట్ మేనేజర్ నాదం పాండు, రిటైర్డ్ తహసీల్దార్ గంజి కృష్ణ, పద్మశాలి సంఘం అధ్యక్షులు గద్దం జనార్ధన్, సభ్యులు పద్మరమేష్‌బాబు, కనుకుంట్ల నర్సింహులు, ఒగ్గు విఠల్, కర్దాస్ మనోహర్, గద్దం నాందేవ్, కొడపాక నాగరాజు, బండారి సుధీర్ బండారి సుదర్శన్, కోస్గి ప్రభు, పెగడ శ్రీనివాస్, మారెల్లి వెంకటయ్య, గుంజేటి విజయ్‌కుమార్, కప్పెర లక్ష్మణ్, సగ్గం శ్రీనివాస్, గొల్ల మల్లయ్య, గుజ్జరి రాందాస్, గాజుల రామలింగం, ఇంజమూరి మల్లేశం, చిప్ప సత్యనారాయణ, కర్దాస్ పవన్ కుమార్ పాల్గొన్నారు.

## పుస్తెలు, మెట్టెల అందజేత

**చిన్నశంకరంపేట, జనవరి 1, ప్రభాతవార్త:** మండల పరిధి మాందాపూర్ గ్రామానికి చెందిన జయమ్మ కూతురు కీర్తి వివాహానికి మైనంపల్లి స్వచ్ఛంధ సంస్థ చైర్మన్, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు పుస్తె మట్టెలను పంపగా సభ్యులు ఆదివారం అందించారు. ఈ కార్యక్రమంలో కోడూరి రమేష్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, భీమరి బసవరాజ్, పెద్ద సిద్దాగౌడ్, నారాయణ, సురేందర్, ఎల్ల స్వామి, వేణు, లింగంగౌడ్ పాల్గొన్నారు.

## మంత్రి పొన్నంకు స్వామివారి కళ్యాణ పత్రిక అందజేత

**కొమురవెల్లి, జనవరి 1, ప్రభాతవార్త :** రాష్ట్ర రవాణా, బీసీ సంంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను హైదరాబాద్‌లో సోమవారం కలిసి ఈనెల 7న జరిగే శ్రీ మల్లికార్జున స్వామి వారి వార్షికకళ్యాణ మహోత్సవ, బ్రహ్మోత్సవాల అహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో అలయ ఈవో బాలాజీ, ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, దేవాలయ అర్చకులు తదితరులు ఉన్నారు.



మంత్రికి ఆహ్వాన పత్రికను అందిస్తున్న దశ్యం



ఎంపి బిబి పాటిల్‌కు నూతన సంవత్సరం శుభాకాంక్షలు

## ఎంపికి రైల్వే బోర్డు సభ్యుడి శుభాకాంక్షలు

**జహీరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:** ఆంగ్ల నూతన సంవత్సరం 2024ను పురస్కరించుకుని సోమవారం రైల్వేబోర్డు సభ్యులు షేక్ ఫరీద్ ఎంపి బిబిపాటిల్‌కు పూలబొకేను అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గోవర్ధన్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, ఆనంద్ పాల్గొన్నారు.

## క్యాలెండర్‌ను ఆవిష్కరించిన హరీష్‌రావు



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు

**సిద్దిపేట రూరల్, జనవరి 1, ప్రభాతవార్త :** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావును హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో బిఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకులు మెరుగు మహేష్, కౌన్సిలర్ కలకు ఒట్ల మల్లికార్జున్, బిఆర్ఎస్‌వి నియోజకవర్గ అధ్యక్షులు పయ్యావుల శ్యామ్, దిలీప్‌రెడ్డి, వైకుంతంలతో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మెరుగు మహేష్ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను మాజీ మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా అవిష్కరించారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



నూతన సంవత్సర క్యాలెండర్‌ను అవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణ

**బెజ్జంకి, జనవరి 1,ప్రభాతవార్త :** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్ ఆధ్వర్యంలో నాయకులు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే చేతుల మీదుగా అవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గూడెల్లి శ్రీకాంత్, రావుల నర్సయ్య, రాజు, సంతోష్, రాజేందర్, ఐలయ్య యాదవ్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు. మంత్రి పొన్నంకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణలను హైదరాబాద్‌లోని సచివాలయంలో సోమవారం పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చెప్యాల శ్రీనివాస్‌గౌడ్, శానగొండ శ్రావణ్, ముక్కెర కొమురయ్య, లింగం, అజయ్‌గౌడ్, ఉపేందర్ తదితరులు ఉన్నారు.

### టియుడబ్ల్యూజె ఐజెయు మీడియా జిల్లా ఉపాధ్యక్షుడిగా మహమ్మద్ సిద్దిఖ్

**సంగారెడ్డి మున్సిపాలిటి, జనవరి 1, ప్రభాతవార్త:** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంగారెడ్డి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులుగా సీనియర్ జర్నలిస్ట్ మహమ్మద్ సిద్దిక్‌ను నియమిస్తూ టియుడబ్లుజే ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యఓఉలు ఆర్ అనిల్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆసిఫ్ అహ్మద్‌లు తెలిపారు. టియుడబ్లుజే ఐజెయు మీడియా జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులైన మహమ్మద్ సిద్దిఖ్‌ను టియుడబ్లుజె రాష్ట్ర కార్యదర్శి ఫైసల్, జిల్లా అధ్యక్షులు బండారి యాదగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణులు శుభాకాంక్షలు తెలిపారు.

తనపై నమ్మకంతో జిల్లా బాధ్యతలు అప్పగించిన నాయకులకు మహమ్మద్ సిద్దిఖ్ కృతజ్ఞతులు తెలుపుతూ జర్నలిస్టులకు అందుబాటులో ఉంటూ వారికి ఎదురయ్యే సమస్యలపై నిరంతం పోరాటం చేసి సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తానన్నారు.



కేక్‌కట్ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న తదితరులు

## హుస్నాబాద్ అభివృద్ధికి అందరూ సహకరించాలి

### మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న

**హుస్నాబాద్, జనవరి 1, ప్రభాతవార్త :** హుస్నాబాద్ మున్సిపలిటీ అభివృద్ధికి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. ఆదివారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని స్పూర్తి అసోసియేషన్ ఆధ్వర్యంలో సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమ్మేళనానికి మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న స్పూర్తి అసోసియేషన్ అధ్యక్షులు పందిల్ల శంకర్‌తో కలసి కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చిత్తారి పద్మ, జనగామ రత్నమాల, బండారు మనీల, బార్ అసోసియేషన్ అధ్యక్షులు చిత్తారి రవీందర్, చిట్టిగోపాల్‌రెడ్డి, కొత్తపల్లి అశోక్, గాదెపాక రవిందర్ పాల్గొన్నారు.

## మెదక్ సిఎస్ఐ చర్చిలో ఘనంగా నూతన సంవత్సర ఆరాధన



భక్తులకు ఆశీస్సులు ఇస్తున్న పాస్టర్

**మెదక్ అర్బన్, జనవరి1 ప్రభాతవార్త:** మెదక్ సీఎస్ఐ చర్చిలో సోమవారం ఘనంగా నూతన సంవత్సర ఆరాధన స్థానిక సంఘ కాపరి డాక్టర్ టి. శాంత ఆధ్వర్యంలో జరిగింది. అర్ధరాత్రి జరిగిన ఆరాధన, ఉదయం జరిగిన ఆరాధనలో స్థానిక గురువులు శాంతయ్య వ్యాక్య సందేశాన్ని అందించారు. 2024 సంవత్సరం అందరికీ మంచి జరగాలని, నిన్నువలే నీ పొరుగు వారిని ప్రేమించమని దేవుని వాక్యాన్ని అనుసరించి జీవించాలని భక్తులకు సూచించారు. ఏసుక్రీస్తు దీవెనలు అందరిపై ఉంటాయని ఆయన అన్నారు. దూర ప్రాంతం నుంచి వచ్చిన వారికి, స్థానిక సంఘానికి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆరాధనలలో స్థానిక సహాయక గురువులు డేవిడ్ రిచర్డ్స్, జైపాల్, శ్రీనివాస్, సువర్ణ రత్నంతో పాటు సంఘ నాయకులు గంట సంపత్, సామ్సన్, సందీప్, ఫ్రాంక్ జాన్సన్, సువన్ డగ్లస్, నోబుల్ సన్, జోసఫ్, శాంతి కుమార్, దేవప్రకాష్, జాయ్ ముర్రే, ప్రభుదయ, జాకబ్ ఫ్రావిన్స్, సుశీల్, ప్రభుదాస్, శ్రీనివాస్, జోయల్ తదితరులు పాల్గొన్నారు.

### మల్లికార్జునస్వామిని దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**నర్సాపూర్, జనవరి 1, ప్రభాతవార్త:** యాదవ సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న శ్రీకేతకీ బ్రమరాంబిక సహిత మల్లికార్జునస్వామి ఆలయం వార్షికోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. వార్షిక ఉత్సవాల్లో భాగంగా సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ ఆవుల రాజిరెడ్డి, నాయకురాలు సుహాసినిరెడ్డి, సోమన్నగారి రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్‌గుప్త తదితరులు శ్రీమల్లికార్జునస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వారికి పూజారి హరిప్రసాద్‌శర్మ పూర్ణ కుంభంతో స్వాగతంపలకగా నిర్వాహకుల మాచునూరి మల్లేష్‌యాదవ్, రాజుయాదవ్ తదితరులు ఘనస్వాగతం పలికి ఆహ్వానించడం జరిగింది. ఈమేరకు మరకత మల్లిఖార్జునస్వామికి వారందరు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా యాదవ సంఘం సభ్యులు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఆవుల రాజిరెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు సుహాసినిరెడ్డి, రాష్ట్ర నాయకులు సోమన్నగారి రవిందర్‌రెడ్డి, శ్రీనివాస్‌గుప్తలతో పాటు నాయకులనందరిని శాలూవాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుల సురేశ్‌నాయక్, శ్రీశైలంయాదవ్, మల్లేష్‌యాదవ్, కాంగ్రెస్ నాయకుల తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ నాయకులను సన్మానించిన యాదవ సంఘం సభ్యులు



ఇళ్ల ముందు 2024కు స్వాగతం పలుకుతూ ముగ్గులు వేసిన దృశ్యం

## గ్రామాల్లో నయా సాల్‌తో ఫుల్ జోష్

**పుల్కల్, జనవరి 1, ప్రభాతవార్త:** నయా సాల్ 2024ను మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజలు ఫుల్ జోష్‌గా వెల్‌కం చెప్పారు. 2023 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ రాత్రి 12 గంటలకు కొత్త సంవత్సరానికి కుటుంబ సభ్యుల సమేతంగా కేక్‌లు కట్ చేసుకుని సంబరాలు జరుపుకున్నారు. ఉదయం ఇండ్ల ముందు 2024 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ రంగు రంగు ముగ్గులతో అందంగా వాకిళ్లను ముస్తాబు చేసుకున్నారు. కొత్త సంవత్సరన్ని మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఇండ్లలో పండగ వాతావరణం కానవచ్చింది.

## ఆకట్టుకున్న 6 గ్యారంటీ ముగ్గు

**చౌటకూరు, జనవరి 1, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చౌటకూరులో కాంగ్రెస్ నేత చాకలి ఆగమయ్య తన ఇంటి ముందు నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురష్కరించుకుని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయనున్న 6 గ్యారంటీ పథకాల పేర్లతో అందంగ ముగ్గును వేశారు. ఆగమయ్య ఇంటి ముందు 6 గ్యారంటీ పథకాల ముగ్గును వేశారని గ్రామంలో దహనంగా ప్రచారంగా సాగడంతో గ్రామస్థులు అటుగా వచ్చి ముగ్గును ఆసక్తిగా తికలిచండం కానవచ్చింది.




చౌటకూరులో 6 గ్యారంటీ ముగ్గు దృశ్యం

## పోచమ్మను దర్శించుకున్న ఆర్టీసీ డిపో అధికారులు

**మనూర్, జనవరి 1, ప్రభాతవార్త:** మండలంలోని బోరంచ గ్రామంలోని నల్లపోచమ్మ అమ్మవారి ఆలయాన్ని సోమవారం నారాయణఖేడ్ డిపో అధికారులు దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న డిపో మేనేజర్ మల్లేషయ్య, మార్కెటింగ్ సెల్ ఇంచార్జి పాండులను అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా వారు పూజలు నిర్వహించారు. తమ మొక్కుబడిలో భాగంగా 101 టెంకాలను అమ్మవారికి సమర్పించుకుని ఆలయ అర్చకులను ఘనంగా సన్మానించారు. డిపో అధికారులు, ప్రయాణీకులు 2024 సంవత్సరాన్ని సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జరుపుకునేలా దీవించాలని అమ్మవారిని వేడుకున్నట్లు డిపో మేనేజర్ మల్లేషయ్య పేర్కొన్నారు. ఆర్టీసి ఉద్యోగులకు రావాల్సిన పిఆర్‌సి బకాయిలు, జీతాల పెంపుదల జరగాలని అమ్మవారిని వేడుకున్నామన్నారు. ఈ సందర్భంగా ఆలయం ఆవరణలో డిపో మేనేజర్, మార్కెటింగ్ సెల్ ఇంచార్జిలను శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## కార్మికులకు స్వెట్టర్ల పంపిణీ

**సిద్దిపేట రూరల్, జనవరి 1, ప్రభాతవార్త:** ఆరోగ్యమే మహాభాగ్యం.. ఆరోగ్యంతోపాటు తోటీవారికి సేవచేసే సంకల్పంతో ఫ్రెండ్లీ వాకర్స్ అసోసియేషన్ ముందుకు సాగుతుందని అసోసియేషన్ నూతన అధ్యక్షుడు పల్లె బాలకిషన్‌గౌడ్ అన్నారు. సిద్దిపేట కోమటిచెరువు కట్టపై పనిచేస్తున్న మున్సిపల్, టూరిజంశాఖకు చెందిన మహిళ కార్మికులకు నూతన సంవత్సరం పురస్కరించుకొని సోమవారం అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వెట్టర్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిద్దిపేట కోమటిచెరువు కట్టను ఎప్పటికప్పుడు క్లీన్ అండ్ గ్రీన్ చేస్తూ ప్రజల ఆరోగ్యం, ఆహ్లాదం కోసం పని చేస్తున్న కార్మికులు ఆర్యోగంగా ఉండాలని స్వెట్లర్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ నాయకులు మెర్గు యాదగిరిగౌడ్, కెమ్మసారం దుర్గయ్య, కొండ రాజు, కుంబాల పద్మారెడ్డి, నాయిని జైపాల్‌రెడ్డి, గంధం కరుణాకర్‌రెడ్డి, బొల్లం అంజయ్య, చుక్క చంద్రం, మల్లేశం, శంకర్, రమేష్, శ్రీను, అంజనేయులు, సతీష్, చంద్రం, కృష్ణ, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముత్యంరెడ్డి సేవలు చిరస్మరణీయం



ముత్యంరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**తొగుట, జనవరి 1, ప్రభాతవార్త:** మాజీ మంత్రి స్వర్గీయ చెరుకు ముత్యంరెడ్డి దుబ్బాక నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా, మంత్రిగా, అంచనాల కమిటీ చైర్మన్‌గా, టీటీడీ బోర్డు మెంబర్‌గా పనిచేసి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘతన ఆయనకే దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్కం స్వామి అన్నారు. ముత్యంరెడ్డి 79వ జయంతి వేడుకలను సోమవారం తుక్కాపూర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముత్యంరెడ్డి చేసిన సేవలు అభివృద్ధిని ప్రజలు ఎప్పుడు మరిచిపోరన్నారు. కార్యక్రమంలో చెరుకు విజయమ్మ, తొగుట ఎంపిపి గాంధారి లతానరేందర్‌రెడ్డి, సర్పంచ్ పాగాల కొండల్‌రెడ్డి, పార్టీ నాయకులు రేపాక తిరుపతి, ఉప్పలయ్య, లింగాల కృష్ణ, స్వామి, కొండల్‌రెడ్డి, గోపాలస్వామి, బాలమల్లు, బషీర్, శ్రీకాంత్, రాములు, నాగరాజు, నరసింహులు, రమేష్, నర్సవ్వ, ప్రభాకర్, రామస్వామి, భరత్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## మహర్ వీరుల త్యాగం మరువలేనిది



మాట్లాడుతున్న ప్రజా సంఘాల నాయకులు

**హుస్నాబాద్, జనవరి 1, ప్రభాతవార్త :** మహారాష్ట్రలోని పూనే ప్రాంతంలో పీష్వాల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా 1818 జనవరి 1వతేదీన మహర్ చేసిన చరిత్రాత్మక పోరాట దినాన్ని పురస్కరించుకుని సోమవారం హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో దళిత, బహుజన, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలువులు నాయకులు నియంతృత్వ ధోరణి భరించలేక బానిస సంకెళ్లను తెంచుకుని మహర్ వీరులు ప్రాణాలకు తెగించి పోరుచేశారని గుర్తు చేశారు. మహర్ వీరుల త్యాగం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో దళిత ప్రజా సంఘాల నాయకులు కేడం లింగమూర్తి, గాదెపాక రవిందర్, ముక్కర సంపత్, మేకల వీరన్న యాదవ్, వడ్డెపల్లి మల్లేశం, కొమురయ్య, ఎనగందుల శంకర్, సుదాకర్, కొత్తపల్లి అశోక్, వీరసోమయ్య, వెన్న రాజు, రాజు, యాదగిరి, శరత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ మహోత్సవం

**నిజాంపేట, జనవరి 1, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో సోమవారం కత్తిస్వామి బజారు నరేష్‌గౌడ్ స్వగృహంలో అయ్యప్పస్వామి మహా పడి పూజ మహోత్సవాన్ని గురుస్వామి రెడ్డిశెట్టి రవిస్వామి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వామి పెద్దపైడి నవీన్‌రెడ్డి మాట్లాడుతూ 11 సంవత్సరాలుగా అయ్యప్ప స్వామి మాలాధారణ ధరించి అయ్యప్పస్వామి కృపకు పాత్రులమయ్యామన్నారు. గ్రామంలో అయ్యప్ప మహాపడిపూజ కార్యక్రమానికి అయ్యప్ప స్వాములు భక్తులు పెద్దఎత్తున పాల్గొని భజన సంకీర్తనలతో గ్రామంలో ఒక ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. అనంతరం అయ్యప్పస్వాములకు అన్నదాన తీర్థప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో గురుస్వాములు వీరమల్లు బాలయ్య, రంజిత్‌గౌడ్, నాయిని వెంకటేశం, యాదగౌడ్, పంచాంగం రమణ, ప్రశాంత్ గౌడ్, జీడిరాములుగౌడ్, గ్రామస్థులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పొలంలో పడి వ్యక్తి మృతి

**మిరుదొడ్డి, జనవరి 1, ప్రభాతవార్త:** వ్యవసాయ పని నిమిత్తం వెళ్లిన రైతు పొలంలో పడి మృతి చెందిన సంఘటన భూంపల్లి మండలంలోని మోతే గ్రామంలో ఆదివారం జరిగింది. భూంపల్లి పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. అదే గ్రామానికి చెందిన సద్రమైన స్వామి(55) ఆదివారం వ్యవసాయ పని నిమిత్తం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో పొలం వద్దకు వెళ్లి అరైన రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఫోన్ చేయగా ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో అందోళన చెంది పక్క వ్యవసాయ పొలం వ్యక్తిని అడగగా పొలంలో స్వామి పడిపోయినట్లు తెలిపారు. మృతుని కుమారుడు బాబు వెళ్లి చూసేసరికి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. కుటుంబ సభ్యులు తమకు ఎవరిపై అనుమానం లేదని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ భువనేశ్వరావు తెలిపారు.

## ఆగిఉన్న డిసిఎంను బైక్ ఢీకొని వ్యక్తి మృతి

**రామాయంపేట మున్సిపాలిటీ, జనవరి 1, ప్రభాతవార్త :** ఆగి ఉన్న డిసిఎంను వెనకనుంచి బైక్ ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం సాయంత్రం రామాయంపేట మండలం తొనిగండ్ల గ్రామ శివారు లో జరిగింది. ఎస్ఐ రంజిత్ కథనం ప్రకారం... గంగాపూర్ గ్రామానికి చెందిన ముడావత్ మోధ్యా(45) ఆదివారం రామాయంపేట నుండి సొంత గ్రామానికి బైక్‌పై వెళుతుండగా, మార్గమధ్యలో తొనిగండ్ల గ్రామ శివారులో పెద్దవాగు దాటిన తర్వాత ఒక డిసిఎం డ్రైవర్ నిర్లక్ష్యంగా రోడ్డుపైనే ఆపటం తో చీకట్లో కనబడకపోవడంవల్ల, మృతుడు మోధ్య బైక్‌తో డిసిఎం వెనకాల ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో అతడి తలకు తీవ్ర గాయమై మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రంజిత్ తెలిపారు.